జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php



చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాపాలన

న్యూస్ ఈజ్ రైట్

6-2-29/3/12, 3వ అంతస్థు, దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004

వివరాలకు సంప్రదించండి : 8886022523



సంపుటి 15 సంచిక 88 విశాఖపట్నం సోమవారం 13 డిసెంబరు 2021 8 పేజీలు వెల : 5.00




## పవన్ కల్యాణ్ దీక్ష విరమణ

అమరావతి: విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరించొద్దంటూ జనసేన అధినేత పవన్‌కల్యాణ్ చేపట్టిన సంఘీభావ దీక్ష ముగిసింది. ఆయనకు నేతలు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేశారు. స్టీల్ ప్లాంట్ జేఏసీ నేతలు కూడా పవన్‌తో పాటు దీక్షలో పాల్గొన్నారు. అఖిలపక్షాన్ని ఢిల్లీ తీసుకెళ్లాలని పవన్ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కాగా విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణకు వ్యతిరేకిస్తూ జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆదివారం ఉదయం మంగళగిరిలోని జనసేన కార్యాలయంలో ఆదివారం ఉదయం సంఘీభావ దీక్ష చేపట్టారు. సాయంత్రం 5 గంటల వరకు దీక్ష కొనసాగించారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌పై సీఎం జగన్ స్పందించాలని పవన్ డిమాండ్ చేశారు. అంతకుముందు ఆర్మీ హెలికాప్టర్ ప్రమాదంలో మరణించిన అమర జవాన్లకు పవన్ నివాళులర్పించారు. అలాగే విశాఖ ఉక్కు సాధన కోసం ప్రాణాలర్పించిన వారికి శ్రద్ధాంజలి ఘటించారు. దీక్ష విరమించిన అనంతరం పవన్ కల్యాణ్ ప్రసంగించారు.

### చేతగాని వైసీపీ మనకు అవసరమా..?

విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన ఒకరోజు దీక్షను జనసేన అధినేత పవన్ కల్యాణ్ విరమించారు. ఈ సందర్భంగా ప్రసంగించిన పవన్.. వైసీపీ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం పోరాడాల్సింది వైసీపీనేని ఆయన అన్నారు.

(మిగతా 2లో..)





# వీరుడా.. ఇక సెలవు..

## అశ్రునయనాల మధ్య సాయితేజ అంత్యక్రియలు



చిత్తూరు జిల్లా: ఆర్మీ హెలికాప్టర్ ప్రమాదంలో మృతి చెందిన వీర జవాన్ సాయితేజ అంత్యక్రియలు స్వగ్రామంలో జరిగాయి. పోలీసులు, సైనిక లాంఛనాలతో పూర్తయ్యాయి. పోలీసులు గాలిలో మూడు రౌండ్ల కాల్పులు జరిపి గౌరవ వందనం సమర్పించారు. సాయితేజ అంత్యక్రియాలకు బంధుమిత్రులు, అభిమానులు, ప్రజలు భారీగా తరలి వచ్చారు. తీవ్ర విచార వదనాలతో సాయితేజకు వీడ్కోలు పలికారు. అంతకుముందు ఆదివారం ఉదయం జవాన్ సాయితేజ భౌతికకాయం బెంగుళూరు ఎయిర్ బేస్ నుంచి స్వగ్రామానికి బయలుదేరింది. ఆంధ్రా-కర్నాటక సరిహద్దు నుంచి సాయితేజ పార్థివదేహానికి నివాళి అర్పిస్తూ యువత బైక్ ర్యాలీ చేపట్టింది. 'జై జవాన్ అమర్ రహే సాయితేజ' అంటూ యువత నినాదాలతో మదనపల్లె ప్రాంతం మారుమ్రోగింది. అలాగే జాతీయ జెండాలను ప్రదర్శిస్తూ భారత మాతాకు జై అంటూ దేశ భక్తిని చాటుకున్నారు. ఆర్మీ హెలికాప్టర్ ప్రమాదంలో అమరులైన వీర జవాన్లకు దేశం కన్నీటి నివాళి అర్పిస్తోంది.




## ఏపీలో తొలి ఒమిక్రాన్ కేసు నమోదు

విజయనగరం: దేశంలో ఒమిక్రాన్ వేరియంట్ కేసులు క్రమంగా పెరుగుతున్నాయి. తాజాగా, ఏపీలో తొలి ఒమిక్రాన్ కేసు నమోదైంది. ఐర్లాండ్ నుంచి ఏపీకి వచ్చిన 34 ఏళ్ల వ్యక్తికి ఒమిక్రాన్‌గా నిర్ధారణ అయ్యింది. తొలుత అతనికి ముంబైలోని ఎయిర్‌పోర్టులో ఆర్టీపీసీఆర్ పరీక్షలు నిర్వహించగా అందులో నెగెటివ్ వచ్చింది. ఈ క్రమంలో ఆ వ్యక్తి గత నెల (నవంబరు) 27న విశాఖ చేరుకున్నాడు. అక్కడ కూడా ఆర్టీపీసీఆర్ పరీక్ష చేయగా నెగెటివ్ వచ్చింది. కాగా, తాజాగా ఆ వ్యక్తికి మరోసారి ఆర్టీపీసీఆర్ పరీక్ష నిర్వహించగా ఒమిక్రాన్ పాజిటీవ్‌గా నిర్ధారణ అయ్యింది. దీంతో అధికారులు వ్యక్తి నమునాలను హైదరాబాద్‌లోని సీసీఎంబీకి పరీక్షల కోసం పంపించారు. ఆ వ్యక్తికి ఒమిక్రాన్ నిర్ధారణ అయినట్లు వైద్యారోగ్యశాఖ ప్రకటించింది. మొత్తం 15 మంది నమునాలను హైదరాబాద్‌లోని సీసీఎంబీకి పంపినట్లు అధికారులు తెలిపారు. కాగా, పది నమూనాలలో ఒకరికి మాత్రమే ఒమిక్రాన్ సోకినట్లు అధికారులు తెలిపారు. మిగిలిన ఐదుగురి వివరాలు రావాలన్న ఆరోగ్యశాఖ ప్రజలు అనవసర వదంతులు నమ్మవద్దని తెలిపింది. ప్రజలు కోవిడ్ నిబంధలను పాటించాలని కోరింది. ఒమిక్రాన్ వేరియంట్ సోకిన వ్యక్తి ప్రస్తుతం ఆరోగ్యంగానే ఉన్నట్లు అధికారులు తెలిపారు.

# డిపాజిట్‌లపై 5 లక్షల వరకు భీమా: మోడీ



న్యూఢిల్లీ : బ్యాంకు డిపాజిట్ బీమా కవరేజీని పెంచాలని తాను ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో కేంద్ర ప్రభుత్వాన్ని కోరేవాడినని, కానీ ఫలితం లేకపోయిందని, ఆ పని చేయడం కోసమే తనను ప్రజలు ప్రధాన మంత్రిని చేశారని నరేంద్ర మోదీ అన్నారు. "డిపాజిటర్లకే పెద్ద పీట : రూ. 5 లక్షల వరకు నిర్ణీత కాల వ్యవధిలో డిపాజిట్ బీమా చెల్లింపు హామీ''పై కార్యక్రమంలో ఆదివారం ఆయన మాట్లాడారు. సమస్యలను తివాచీ క్రిందకు విసిరేసే ధోరణి అనేక సంవత్సరాలపాటు ఉండేదని చెప్పారు. నేటి నవ భారతం సమస్యలను పరిష్కరించడంపై దృష్టి సారించిందని తెలిపారు. సమస్యల పరిష్కారంలో ఆలస్యం, జాప్యం చేయడం లేదన్నారు. గతంలో బ్యాంకుల నుంచి డిపాజిట్ సొమ్మును పొందలేకపోయిన డిపాజిటర్లకు సింబాలిక్ చెక్కులను ఈ సందర్భంగా అందజేశారు. కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ, ఈ పథకం ద్వారా దాదాపు 98 శాతం డిపాజిట్ ఖాతాలు లబ్ధి పొందుతాయన్నారు. దీనివల్ల బ్యాంకుల పట్ల భారతీయులకు నమ్మకం పెరుగుతుందన్నారు. తమ డిపాజిటర్లకు సొమ్మును చెల్లించడంలో 17 బ్యాంకులు విఫలమయ్యాయని తెలిపారు. బీమా కవరేజిని రూ. 1 లక్ష నుంచి రూ. 5 లక్షలకు పెంచినట్లు చెప్పారు. (మిగతా 2లో..)

## స్కూల్‌లో కరోనా కలకలం

### ఏపీలోని శ్రీకాకుళం జిల్లా వరలక్ష్మీ పబ్లిక్ స్కూల్‌లో కరోనా కలకలం రేపింది



శ్రీకాకుళం : 15 మందికి కరోనా లక్షణాలు కనిపించడంతో టెస్టులు చేయగా తొమ్మిది మందికి పాజిటివ్‌గా తేలిందని అధికారులు తెలిపారు. దీంతో పాజిటివ్ వచ్చిన వారికి ప్రైమరీ, సెకండరీ కాంటాక్ట్స్‌ను ట్రేస్ చేశామన్నారు. మొత్తం 190 మందికి టెస్టులు చేసినట్లు అధికారులు చెప్పారు. స్కూల్‌ను మొత్తం శానిటైజ్ చేసి ప్రత్యేక టెస్టింగ్ క్యాంప్‌ను ఏర్పాటు చేశామన్నారు. కాగా, పాజిటివ్ వచ్చినవాళ్లలో టీచర్లు, స్టూడెంట్లు ఉన్నట్లు తెలిపారు అధికారులు.

## పంజాబ్ పాఠశాలల అభివృద్ధికి మద్దతివ్వండి : కేజ్రీవాల్



చండీగఢ్ : పంజాబ్‌లోని పాఠశాలల పరిస్థితి దయనీయంగా ఉందని, తమ పార్టీ అధికారం చేపడితే, వాటిని మెరుగుపరుస్తామని ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ చెప్పారు. పాఠశాలల అభివృద్ధి కోసం తమకు మద్దతివ్వాలని ఆ రాష్ట్ర ప్రజలను ఓ వీడియో సందేశం ద్వారా కోరారు. పంజాబ్‌లో విద్యా రంగం బాగులేదని, ప్రభుత్వ పాఠశాలలు దయనీయ స్థితిలో ఉన్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువులు లేవన్నారు. (మిగతా 2లో..)

## ఆ మూడు పార్టీలు ఎక్కడ?: యోగి



ఇటావా: కోవిడ్ విపత్కర సమయంలో ఉత్తరప్రదేశ్‌లోని విపక్ష పార్టీలు ఏమయ్యాయని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ప్రశ్నించారు. కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ, బహుజన్ సమాజ్ పార్టీలపై విమర్శలు గుప్పించారు. ఇటావాలో ఆదివారంనాడు జరిగిన ఎన్నికల ర్యాలీలో యోగి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మోదీ నాయకత్వంలో కరోనా మహమ్మారితో మనం ఎంతో సమర్థవంతంగా పోరాడామని, ఆ సమయంలో కాంగ్రెస్, ఎస్‌పీ, బీఎస్‌పీ ఏమైపోయాయని నిలదీశారు. బూత్ స్థాయి నుంచి పార్టీని పటిష్టం (మిగతా 2లో..)

# నేను హిందువును.. హిందుత్వ వాదిని కాదు!

## రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు..



ఢిల్లీ, "హిందూ వేరు, హిందుత్వవాది వేరు. నేను హిందువును. హిందుత్వ వాదిని కాదు" కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, చేసిన ఈ వ్యాఖ్య రాజకీయ వర్గాల్లో కొత్త చర్చకు తెర తీసింది. కాంగ్రెస్ పార్టీ లౌకిక వాదానికి తిలోదకాలు ఇచ్చి, సాఫ్ట్ హిదుత్వ పంథాలోకి అడుగులు వేస్తుందా, అనే సందేహం, కలుగుతోందా అన్న సందేహం ఇటు కాంగ్రెస్ ప్రతి వర్గాల్లో, అటు లౌకికవాద రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతోంది. రాజస్థాన్లోని జైపుర్లో కాంగ్రెస్ పార్టీ ధరల పెరుగుదల, కేంద్ర ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా భారీ ర్యాలీ, బహిరంగ సభ నిర్వహించింది. పెద్ద ఎత్తున ప్రజలను సమీకరించారు. కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీ, పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంకా వాద్రా సహా రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గేహ్లాట్ ఇతర సీనియర్ నాయకులు ఈ బహిరంగ సభలో పాల్గొన్నారు, ప్రసంగించారు. అయితే ఢిల్లీ నుంచి జైపుర్ వచ్చినా సోనియా గాంధీ మాత్రం ఎలాంటి ప్రసంగం చేయకుండానే వెనుతిరిగారు. కార్యకర్తలు, మద్దతుదారుల వద్ద ఉన్న నల్ల రంగు రుమాలు, స్కార్ఫ్, మఫ్లర్ వంటి వాటిని లోపలకు అనుమతించలేదు. వాటిని తీసివేస్తేనే లోపలికి వెళ్లనిచ్చారు. నల్ల రంగు దుస్తులను సభకు అనుమ తించక పోవటం చర్చనీయాంశంగా మారింది. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్.. తమ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎవరైనా నిరసనలు చేస్తారనే భయంతోనే (మిగతా 2లో..)


మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)

MASTER KEY TV
NEWS FOR EQUALITY

జై భీం,

మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?

మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?

పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?

మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?

అయితే రండి, కదలి రండీ

బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేద్కర్, ఫూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయుతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి

Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,

Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004

E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

## డిపాజిట్లపై 5లక్షల వరకు భీమా: మోడీ

(మొదటి పేజీ తరువాయి)

డిపాజిట్ ఇన్సూరెన్స్ క్రెడిట్ గ్యారంటీ స్కీమ్ క్రింద సమయాన్ని 8-9 సంవత్సరాల నుంచి 90 రోజులకు తగ్గించామని తెలిపారు. భారతీయ రిజర్వు బ్యాంకు గవర్నర్ శక్తికాంత దాస్ మాట్లాడుతూ, కోవిడ్-19 మహమ్మారి సమయంలో దేశం యావత్తు కలిసికట్టుగా పని చేయగలమని నిరూపించిందని చెప్పారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు స్థూల పోదక శక్తిగా వాస్తవంగా మారగలిగే సమయం భారత దేశానికి వచ్చిందని తెలిపారు. డిపాజిట్ ఇన్సూరెన్స్ పథకం పరిధిలోకి పొదుపు, ఫిక్స్‌డ్, కరంట్, రికరింగ్ డిపాజిట్లు వస్తాయి. భారత దేశంలోని అన్ని కమర్షియల్ బ్యాంకులు, రాష్ట్ర, కేంద్ర, ప్రాథమిక సహకార బ్యాంకులలో సొమ్ము దాచుకున్నవారికి ఈ పథకం వర్తిస్తుంది. ఒక బ్యాంకులో ఒక డిపాజిటర్‌కు రూ.5 లక్షల చొప్పున బీమా కవరేజ్ లభిస్తుంది.

## ఆ మూడు పార్టీలు ఎక్కడ?: యోగి

(మొదటి పేజీ తరువాయి)

చేస్తే బీజేపీ కచ్చితంగా 325 సీట్లు గెలుస్తుందని ఆయన అన్నారు.కాగా, ఇదే ప్రచార సభలో పాల్గొన్న బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా మరోసారి సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ వ్యాఖ్యలపై విరుచుకుపడ్డారు. ''మేము తీయటి మాటలు మాట్లాడుతుంటే, వాళ్లు జిన్నా మాటలు మాట్లాడుతున్నారు. దేశంలో కొన్ని రాజకీయ పార్టీలు ఉన్నాయి. వీళ్లు సర్దార్ పటేల్‌ను జిన్నాతో పోల్చి మాట్లాడుతుంటారు. ఇది చాలా దురదృష్టకరం''అంటూ అఖిలేష్‌పై చురకలు వేశారు.

## పంజాబ్ పాఠశాలల అభివృద్ధికి మద్దతివ్వండి : కేజ్రీవాల్

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలోని టీచర్లు చాలా మందివారేనని, అయితే వారంతా విచారంతో ఉన్నారని తెలిపారు. 24 లక్షల మంది విద్యార్థులు పేదలు, దళితులు, ఎస్సీలని చెప్పారు. ఈ విద్యార్థుల భవిష్యత్తు గురించి ఆలోచించాలని కోరారు. పంజాబ్ శాసన సభ ఎన్నికలు వచ్చే ఏడాది ప్రారంభంలో జరుగుతాయి. ఈ ఎన్నికల్లో గెలిచి, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని ఆమ్ ఆద్మీ పార్టీ ప్రయత్నిస్తోంది. రాష్ట్రంలో విద్యా వ్యవస్థపై ఇటీవలే కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు పరస్పరం ఆరోపణలు చేసుకున్నారు.

## రసకందాయంలో గుంటూరు రాజకీయాలు

గుంటూరు, డిసెంబర్ 12,:చిలకలూరిపేట రాజకీయాలు రసకందాయంలో పడ్డాయి. ఎమ్మెల్యే విడుదల రజనీ, మాజీ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ మధ్య విభేధాలు మరోసారి బయటపడ్డాయి. వైసీపీ ఏర్పాటు నుంచి పార్టీలో ఉన్న మర్రి రాజశేఖర్ కు 2019లో పేట టికెట్ ఇవ్వలేదు. ఆర్థికంగా బలమైన అభ్యర్థిని రంగంలోకి దింపాలన్న నిర్ణయంతో బీసీ మహిళైన రజనీకి పార్టీ అధినేత జగన్ అవకాశం ఇచ్చారు. టీడీపీ నేత పుల్లారావుపై పోటీ చేయటానికి విడుదల రజని కూడా ముందుకొచ్చారు. అయితే ఆమె గెలిస్తే మర్రి రాజశేఖర్ కు సముచిత స్థానం ఇస్తామని జగన్ బహిరంగంగానే ప్రకటించారు. జగన్ మాటపై విశ్వాసంతో రజనీ గెలుపు కోసం రాజశేఖర్ కూడా తీవ్రంగా శ్రమించారు. 2019 ఎన్నికల్లో విడుదల రజనీ పుల్లారావుపై విజయం సాధించారు.అయితే అప్పటి నుండి రాజకీయాలు శర వేగంగా మారిపోయాయి. నియోజకవర్గంలో రజనీ పట్టు సాధిస్తుండటంతో మర్రి వర్గంలో ఆందోళన మొదలైంది. దీంతో ఆమెకు చెక్ పెట్టేందుకు మర్రి తన అనుచరులను రంగంలోకి దింపారు. ఇక్కడే మర్రి రాజశేఖర్ కు అనుకూలంగా నర్సరావుపేట ఎంపీ కృష్ణదేవరాయలు రంగంలోకి దిగారు. ఎమ్మెల్యే రజని, ఎంపీ కృష్ణదేవరాయలకు ఎన్నికల సమయం నుండి విభేధాలున్నాయిశత్రువుకు శత్రువు మిత్రుడు అన్న సామెతను నిజం చేస్తూ మాజీ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్, ఎంపీ కృష్ణదేవరాయలు ఒక్కటయ్యారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే వ్యతిరేక వర్గానికి మద్దతునివ్వటం ప్రారంభించారు. దీన్ని పసిగట్టిన ఎమ్మెల్యే తన వర్గాన్ని వాళ్ళకి వ్యతిరేకంగా రంగంలోకి దింపారు. దీంతో రెండు మూడు చోట్ల ఎమ్మెల్యే ప్రమేయం లేని కార్యక్రమాలకు ఎంపీ హాజరు కావడం, వారిని ఎమ్మెల్యే వర్గీయులు అడ్డుకోవడం జరిగింది. ఎమ్మెల్యే రజని తమను కలుపుకోనిపోవటం లేదని ఎంపీ, మాజీ ఎమ్మెల్యే వర్గం ఆరోపిస్తే.. వారిద్దరూ నాకు సహకరించడం లేదని ఎమ్మెల్యే రజనీ ప్రత్యారోపణలు చేశారు.ఇది ఇలా ఉండగానే రెండేళ్ళు గడిచిపోయాయి. ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికలు రావటంతో మర్రి రాజశేఖర్ కు ఆ పదవి వస్తుందని అంతా ఆశించారు. అయితే గవర్నర్ కోటాలో అప్పిరెడ్డికి, స్థానిక సంస్థల కోటాలో ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, మురుగుడు హనుమంతరావుకి సీఎం అవకాశమిచ్చారు. ఈ నిర్ణయంతో.. ఎమ్మెల్సీ అయినా వస్తే ఎమ్మెల్యే రజనికి చెక్ పెట్టవచ్చని భావించిన మర్రి ఆశలు అడియాసలయ్యాయి. దీంతో ఆయన వర్గం భగ్గుమంటుంది.తాజాగా మాజీ సీఎం రోశయ్య సంస్మరణ సభలో మర్రి రాజశేఖర్ బావ, మాజీ ఎమ్మెల్యే సోమేపల్లి సాంబయ్య కొడుకు వెంకట సుబ్బయ్య వైసీపీపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్సీ ఇవ్వకుండా మోసం చేశారన్నారు. గుండెల్లో పెట్టుకుంటామని చెప్పి మాట తప్పారన్నారు. వైసీపీలో తమ కులం లేదంటూ సామాజిక వర్గాన్ని తీసుకొచ్చారు. ఇదే సమయంలో చిలకలూరిపేట మార్కెట్ యార్డు ఛైర్మన్ పదవి ప్రమాణ స్వీకార సభకు తమను ఆహ్వానించలేదంటూ ఎంపీ వర్గం సోషల్ మీడియాలో వాపోయింది. ప్రస్తుతం జిల్లా మొత్తం మీద ఒక్క చిలకలూరిపేటలోనే అధికార పార్టీలో ఆధిపత్య రాజకీయాలు నడుస్తున్నాయి. మరి ఈ సమస్యను అధిష్టానం ఏవిధంగా పరిష్కరిస్తుందోనని జిల్లావాసులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## అంతర్రాష్ట్ర దొంగల ముఠా గట్టురట్టు

కడప: జిల్లాలో అంతర్రాష్ట్ర దొంగల ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. ఏటీఎంలలో చోరీలకు పాల్పడిన ఇద్దరు కరుడుగట్టిన హర్యానా రాష్ట్రానికి చెందిన నేరగాళ్లను పోలీసులు అరెస్ట్ చేశారు. వారివద్ద నుంచి ఏటీఎంల చోరీకి ఉపయోగించిన గ్యాస్ కట్టర్, అత్యాధునిక పరికరాలతో పాటు, లారీ, 9.5 లక్షల నగదు, 2 నాటు తుపాకులు, 20 కేజీల గంజాయి, 40 క్వార్టర్ బాటిళ్ళ అంతరాష్ట్ర మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. నగరంలోని పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో నేరగాళ్లను ఎస్పీ అన్బురాజన్ మీడియా ఎదుట హాజరుపరచి వివరాలను వెల్లడించారు. సీకేదిన్నె మండలంలోని కెవెస్ఆర్ఎం కళాశాల ప్రాగణంలోని ఏటీయం, చిన్నచౌకు పోలీస్ స్టేషన్ సమీపంలోని పోలీస్ స్టేషన్లలో చోరీలకు పాల్పడినట్లు ఎస్పీవెల్లడించారు. చోరీలకు పాల్పడిన మేవాట్ గ్యాంగ్ దేశ వ్యాప్తంగా నేరాలకు పాల్పడినట్లు విచారణలో వెల్లడైందని తెలిపారు. వీరిపై పలు రాష్ట్రాల్లో, జిల్లాల్లో కేసులు నమోదైనట్లు చెప్పారు. పారిపోయే క్రమంలో రాజంపేటలో దొంగలు అడ్డంగా దొరికిపోయారన్నారు. చిన్న ఆధారం లేకపోయినా కేసును క్షేదించడంలో కీలక పాత్ర పోషించిన సీఐలు, ఎస్ఐలు, హాంగార్డులపై ఎస్పీ అన్బురాజన్ ప్రసంశల జల్లులు కురిపించారు.

## గౌడ సంఘీయుల సర్వతోముఖాభివృద్ధి కౌండన్య గ్లోబల్ కమ్యూనిటీ లక్ష్యం










గుంటూరు : గౌడ సంఘీయుల అభివృద్ధే లక్ష్యంగా కౌండిన్య గ్లోబల్ కమ్యూనిటీ పని చేస్తుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. అమెరికా సంయుక్త రాష్ట్రాలు మరియు ప్రపంచంలోని వివిధ దేశాల నుండి వర్చువల్ విధానంలో శ్రీ రమేష్, కిరణ్ తదితరులు కౌండిన్య గ్లోబల్ కమ్యూనిటీ విధి విధానాలను గూర్చి సంక్షిప్తంగా ప్రసంగించారు. గుంటూరులో ఓ ప్రైవేటు హోటల్‌లో శనివారం రాత్రి 'టాలెంటెడ్ స్టూడెంట్స్ రికగ్నైజేషన్' కార్యక్రమం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలలో, గ్రామీణ ప్రాంతంలో పేద విద్యార్థులకు, గీత కార్మికుల సంక్షేమమునకు, నైపుణ్యాభివృద్ధి, శిక్షణ ఉపాధి తదితర అంశాలపై సమావేశంలో పాల్గొన్న వక్తలు విపులంగా చర్చించారు. అనేక రంగాలలో సాంకేతిక వృత్తి విద్య ద్వారా నిపుణులను తయారు చేయడమే సంస్థ ధ్యేయమన్నారు. ప్రపంచ దేశాలలో ఉన్న ప్రతి గౌడ బిడ్డను ఈ ప్లాట్ ఫామ్‌పైకి తీసుకొచ్చి, గౌడ కమ్యూనిటీకి ఏదైనా మంచి చేయాలన్న తపనతోనే కౌండిన్య గ్లోబల్ కమ్యూనిటీ ప్రారంభమైందన్నారు.

ఈ సంస్థను ప్రారంభించడంలో ఎలాంటి స్వార్థం గాని, రాజకీయాలు గాని లేవని, భవిష్యత్తులో పేదలైన గౌడ సమాజ సభ్యులకు వారి పిల్లలకు ఇతోధికంగా సేవలు అందిస్తామన్నారు. అమెరికా, ఆస్ట్రేలియా మరియు ఇతర దేశాల్లో విదేశీ విద్యకు చేయూతనిచ్చి, ప్రోత్సహిస్తామని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా వదాన్యులయిన దాతలు ఇచ్చే ప్రతి పైసాకు అకౌంటబిలిటీ ఉంటుందని కౌండిన్య గ్లోబల్ కమ్యూనిటీ పెద్దలు తెలియజేశారు. ప్రతిభ కలిగిన గ్రామీణ పేద గౌడ విద్యార్థుల ఖర్చులు భరిస్తామని కౌండన్య గ్లోబల్ కమ్యూనిటీ వారు వివరించారు.గీత కార్మికుల సంక్షేమానికి సాయం చేస్తామన్నారు. ప్రమాకదరమైన గీత కార్మిక వృత్తి యందు కాంబోడియా, ఇజ్రాయిల్ మొదలైన టెక్నాలజీని, ఆధునిక నైపుణ్యాలను ప్రవేశపెట్టి ప్రభుత్వాలు కల్లుగీత కార్మికుల ప్రాణాలు కాపాడాలని కోరారు. ప్రతి సీజన్లో ఎంతోమంది ప్రజలు ఆనందంగా తాగే ''కల్లు'' ఆరోగ్యకరమైన పానీయం కాబట్టి, ఎక్సైజ్‌శాఖ నుండి మద్యం శాఖ నుండి తప్పించాలని పలువురు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్వర్గీయ సర్దార్ గౌతు లచ్చన్న కుమార్తె, రిటైర్డ్ జే.డి. ఝాన్సీలక్ష్మి, విద్యాశాఖ అధికారి మస్తానయ్య, రాష్ట్ర వికలాంగుల శాఖ అధికారి కుమారరాజా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు, తెలంగాణ రాష్ట్ర విజిలెన్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ డి.ఎస్.పి. శ్రీ కృష్ణయయ గౌడ, తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం అధ్యక్షురాలు జులూరి ధనలక్ష్మి, కౌండన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్‌కు చెందిన సూరనేని అమరేశ్వర్, భాస్కర్, మధుసూదన్, తెలంగాణ రాష్ట్ర టెక్స్‌టైల్స్ అసిస్టెంట్ కమీషనర్ చంద్రయ్య, గుంటూరుకు చెందిన డాక్టర్ కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. గౌడ సంక్షేమంతోపాటు అన్ని కులాలలతో సహృద్భావంతో కలిసి ఉండాలనే లక్ష్యంతో పనిచేస్తామని నిర్వాహకులు తెలిపారు.

రిటైర్డ్ ఐ.ఎ.ఎస్ సర్దార్ గౌతు లచ్చన్న అల్లుడు రామకృష్ణయ్య, వేముల లీలా ప్రియదర్శిని తదితరులు పాల్గొని ప్రసంగించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా కౌండిన్య గ్లోబల్ కమ్యూనిటీ నిర్వాహకులు 15 మంది పేద గౌడ 10వ తరగతి విద్యార్థులకు తలా రూ.5,000 చొప్పున ఆర్థిక సాయం అందించారు.

సమాజం బాగు పడాలంటే విద్య నేర్చుకోవడం ఒక్కటే మార్గమని ఈ కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరూ యువతకు మార్గనిర్దేశం చేశారు. ఈ సభకు సివిల్ ఇంజనీరు, సంఘ సేవకుడు ఉప్పల వెంకట్రావు వందన సమర్పణ చేశారు.

## పవన్ కల్యాణ్ దీక్ష విరమణ

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల కోసం స్టీల్ ప్లాంట్ నినాదం చేసిన వైసీపీ ఢిల్లీలో మాత్రం నోరెత్తడంలేదని విమర్శించారు. చేతగాని వాళ్లు మనకెందుకని ఎద్దేవ చేశారు. 22 మంది ఎంపీలు, 151 మంది ఎమ్మెల్యేలున్న వైసీపీనే స్టీల్ ప్లాంట్ కోసం పోరాడాలన్నారు. వారికే ఆ అర్హత ఉందని పవన్ అన్నారు. వైసీపీ ముందుంటే వారితో పాటు తాను పోరాడాతనని స్పష్టం చేశారు. వైసీపీకి తాను అల్టిమేటం ఇవ్వలేదని.. ఓడిపోయిన ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తాను ఎలా అల్టిమేటం ఇవ్వగలనని ప్రశ్నించారు. వైసీపీ రౌడీయిజాన్ని, దౌర్జన్యాలను, బూతులను ఇంకా రెండున్నరేళ్లు భరించక తప్పదన్న పవన్.. ప్రజలంతా వైసీపీకి ఓటు వేశారుగనుక స్టీల్ ప్లాంట్ అంశంపై వారినే నిలదీయాలని పవన్ పిలుపునిచ్చారు.స్టీల్ ప్లాంట్ కోసం ఏపీలో ప్రంసగాలు, ప్రకటనలు చేస్తున్న వైసీపీ నేతలు పార్లమెంట్ లో ఎందుకు నిలదీయడం లేదని పవన్ ప్రశ్నించారు. అధికార పార్టీగా ప్రజల సమస్యలను ఢిల్లీలో లేవనెత్తాల్సిన బాధ్యత వైసీపీ పైనే ఉందన్నారు. అప్పు ఉందని స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ చేస్తే.. రూ.6లక్షల కోట్లున్న ఆంధ్రప్రదేశ్ ను కూడా ప్రైవేటీకరణ చేస్తారా..? అని పవన్ ప్రశ్నించారు. 2014లో ఓట్లు చీలకూడదనే ఎన్నికల్లో పోటీ చేయలేదని పవన్ కల్యాణ్ గుర్తుచేశారు.2019లో ఓటు అనే చినుకును వైసీపీ అనే పెనం మీద వేస్తే ప్రజల జీవితాలు ఆవిరైపోయాయన్నారు. కాబట్టి వచ్చే ఎన్నికల్లో జనసేన అనే అలుచిప్పలో ఓట్లు వేయాలన్నారు. అప్పుడే అది ముత్యంలా మారి మెరుస్తుందని పవన్ అన్నారు. మంచి మనుషులు ఏ పార్టీలో ఉన్నా ఆదర్శంగా తీసుకుంటామన్నారు. వారసత్వ రాజకీయాలు పక్కనబెట్టిన మోదీ అంటే తనకు గౌరవమన్నారు.రాయలసీమ నుంచి ఒక మహనీయుడు ముఖ్యమంత్రి అయితే ఆయనకే గుర్తింపునివ్వలేదని.. ఇక కర్నూలును రాజధాని అంటే ఎలా నమ్ముతామని ప్రశ్నించారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి చేయని పార్టీ విశాఖ రాజధాని అంటే ఎలా నమ్మాలన్నారు. అమరావతి రాజధాని విషయంలో జనసేన పార్టీ వైఖరి మారదన్నారు. ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రజల మద్దతు పోతుందన్న భయంతో అమరావతి విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదన్నారు. వైసీపీకి దళితుల ఓట్లు కావాలని గానీ.. దళిత సీఎం పేరిట స్మారక భవనం నిర్మాణానికి మాత్రం డబ్బులుండవన్నారు.వైసీపీ నాయకుల దౌర్జన్యాలకు జనసైనికులు భయపడే ప్రసక్తే లేదన్న పవన్ కల్యాణ్.. ఎన్ని అరాచకాలు చేసిన ధైర్యంగా నిలబడతామన్నారు. జనసేనపై చూపే ప్రతాపాన్ని కేంద్రంపై చూపాలని సూచించారు. ఎన్ని కష్టాలు వచ్చినా వైజాగ్ స్టీల్ ప్లాంట్ నిర్వాసితులకు న్యాయం జరిగేవరకు జనసేన పార్టీ అండగా ఉంటుందని పవన్ హామీ ఇచ్చారు.

## నేను హిందువును.. హిందుత్వ వాదిని కాదు!

(మొదటి పేజీ తరువాయి)

అలా చేసిందని పలువురు అభిప్రాయపడుతున్నారు. దీనికి సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి.సోనియా గాంధీ, ప్రియాంకా వాద్రా సమక్షంలో రాహుల్ గాంధీ చేసిన, హిందూ, హిదుత్వవాది వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీలోనే కాదు, కాంగ్రెస్సేతర లౌకికవాద పార్టీలలో కూడా చర్చకు తెర తీశాయి. ఒక విధంగా వివాదంగా మారాయి. అంతేకాదు, ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మరో సంచలన వ్యాఖ్య కూడా చేశారు. ప్రస్తుతం దేశం రాజకీయాలు హిందువులు.హిందుత్వవాదుల మధ్య పోటీగా సాగుతున్నాయని అన్నారు. అలాగే రాహుల్ గాంధీ తనను తాను గాంధీతో పోల్చుకున్నారు. బీజేపీని, మోడీని గాడ్సేతో పోల్చారు. భారతీయ జనతా పార్టీ లక్ష్యంగానే రాహుల్ గాంధీ ఈ వ్యాఖ్యలు చేశారు.హిందుత్వవాదులకు అధికారమే ముఖ్యమని, 2014 నుంచి వారు అధికారంలో ఉన్నారని రాహుల్ గాంధీ ఆరోపించారు. అందులో సందేహం లేదు. తప్పు కూడా లేదు. అలాగే, హిందుత్వవాదులను అధికారం నుంచి దింపేసి, హిందువులను తీసుకురావాలని పిలుపు నిచ్చారు.హిందుత్వవాదులు అధికారం కోసమే తమ జీవితాంతం ఆరాటపడతారు. వారికి అధికారం కన్నా ఏదీ ఎక్కువ కాదు. దాని కోసం ఏదైనా చేస్తారు అన్నారు. ఈ దేశం హిందువులది, హిందుత్వవాదులది కాదు, అంటూ రాహుల్ గాంధీ బీజేపీ లక్ష్యంగా అస్త్రాలను సంధించారు.అయన దృష్టిలో హిందుత్వ వాదులు అంటే బీజేపీనే కాబట్టి కబాటి అది కూడా తప్పు పట్టలేము. అయితే, రాహుల గాంధీ మాటల్లో వచ్చిన మార్పు దేనికి సంకేతం? లౌకికవాదానికి కాంగ్రెస్ పార్టీ తిలోదకాలు ఇచ్చిందా? ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) అధ్యక్షుడు, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రివాల్ అడుగులో అడుగేసి నడుస్తున్నారా? సాఫ్ట్ హిదుత్వ పంథాలోకి అడుగులు వేస్తున్నారా? ఇప్పుడు రాజకీయ వర్గాల్లో ఇదే చర్చ జరుగుతోంది.

## విజయనగరంలో రెండుగా టీడీపీ

విజయనగరం, డిసెంబర్ 11, :విజయనగరం టీడీపీలో పాలిటిక్స్ మొదలయ్యాయి. రెండు వర్గాలుగా చీలి పోతున్నారు లీడర్లు. అశోక్ గజపతి రాజు.. మీసాల గీతల వర్గాలుగా విడిపోతున్నారు. రీసెంట్ గా మీసాల గీత పార్టీ కార్యాలయం ఓపెన్ చేయడంతో ఈ ఎవ్వారం మరోసారి తెరపైకి వచ్చింది.మామూలుగా విజయనగరం జిల్లాలో టీడీపీకి పెద్ద దిక్కు అంటే అశోక్ గజపతి రాజు అనే విషయం అందరికీ తెలిసిందే. ఇంతకు ముందు కూడా అశోక్ గజపతి రాజు.. మీసాల గీత కలిసి కట్టుగానే పని చేశారు. ఇద్దరూ ఒకే చోట పోటీ చేసి.. ఎంపీగా గజపతి రాజు.. ఎమ్మెల్యేగా మీసాల గీత గెలిచారు. కానీ.. పోయిన ఎన్నికల్లో మీసాల గీతకు కాకుండా.. తన కుమార్తె.. అదితి కి ఎమ్మెల్యే టిక్కెట్ ఇప్పించారు అశోక్ గజపతి రాజు. అప్పటి నుంచి వీళ్లిద్దరికీ ప్రాబ్లమ్ వచ్చింది. పార్టీ ఆఫీస్ కూడా అశోక్ గజపతి రాజు ఇల్లే అన్నట్లుగా ఉండేది. అందుకే.. తనకి ఇంపార్టెన్స్ ఉండడం లేదని.. ఇన్ఫర్మేషన్ కూడా అందడం లేదని.. మీసాల గీత పార్టీ ఆఫీస్ ఓపెన్ చేశారు. ఆ పార్టీలోని కొందరు లీడర్లు.. ఈ ఆఫీస్ ఓపెనింగ్ కి వచ్చారు. జిల్లాలో పార్టీ కార్యాలయం లేక పోవడం వల్ల.. పార్టీ ఉనికి పోతుంది అనే భావనతోనే పార్టీ ఆఫీస్ ఓపెన్ చేశాం అన్నారు మీసాల గీత.కానీ.. ఇంటర్నల్ గా మాత్రం పాలిటిక్స్ వేరే వేరే ఉన్నయ్. లోకల్ బాడీ ఎన్నికల విషయంలో కూడా అశోక్ గజపతి రాజు.. మీసాల గీతపై చాలా ఆరోపణలు చేస్తున్నారట. ఇండైరెక్ట్ గా వైసీపీకి సపోర్ట్ చేస్తున్నారని ఆరోపిస్తున్నారట. ఇలాంటి మాటల వల్లే తాను పార్టీ ఆఫీస్ ఓపెన్ చేయాల్సి వచ్చిందని.. మాజీ ఎమ్మెల్యే మీసాల గీత చెప్పుకుంటున్నారట. ఆమె వర్గం కూడా ఇదే మాట చెబుతోందంట.

## తగ్గిపోతున్న పంచదార

విజయవాడ, డిసెంబర్ 12, :రాష్ట్రవ్యాప్తంగా రేషన్ షాపుల్లో చక్కెర అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మూడు నెలలుగా కార్డులకు సరిపడ రేషన్ పంచదార సరఫరా చేయడంలో పౌరసరఫరాల సంస్థ విఫలమవుతోంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1,44,93,187 కార్డుల్లో అంత్యోదయ అన్న యోజన కార్డులు 7,79,168 ఉన్నాయి. వీటికి ఒక్కో కార్డుకు కేజీ చొప్పున, మిగిలిన 1,37,14,019 కార్డులకు అరకేజీ చొప్పున పంచదార ఇవ్వాలి. మొత్తం కార్డులన్నింటికీ పంచదార ఇవ్వాలంటే నెలకు నెలకు 8వేల మెట్రిక్ టన్నుల పంచదారను ప్రభుత్వం సరఫరా చేయాల్సి ఉంటుంది. నెలకు 75.83లక్షల పంచదార ప్యాకెట్లు సరఫరా కావాల్సింది కేవల 66.91లక్షల ప్యాకెట్లు మాత్రమే సరఫరా అయ్యాయని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. దాదాపు 9 లక్షల ప్యాకెట్లు సరఫరా కాలేదు. ఒక్క నెలలోనే ఈ విధంగా ఉంటే గడిచిన మూడు నెలల్లోనూ ఇదే తరహాలో ప్యాకెట్ల సరఫరా జరిగిందని డీలర్లు, ఎండియు డ్రైవర్లు చెబుతున్నారు. పంచదార అందని ప్రజలు తమను దోషులను చేసి నిందిస్తున్నారని, సమాధానం చెప్పుకోలేకపో తున్నామని డీలర్లు, డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే గత మూడు నెలల్లో సరఫరా అయిన పంచదారలో నాణ్యత ఏమాత్రం బాగోలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.కార్డులకు సరిపడినంత పంచదార సరఫరా చేసేందుకు గోడోన్లలో సరిపడినంత నిల్వలు లేవని అధికారులు చెబుతున్నారు. అక్టోబర్ నుండి సరిపడినంత పంచదార రావడంలేదు. రెండో విడత రేషన్ పంపిణీ తాలూకు కమిషన్లను ఇవ్వడం లేదు. డిసెంబర్‌లో అసలు పంచదార రాలేదు.రెండు నెలలుగా కార్డులన్నింటికీ సరిపడినంత పంచదార రావడంలేదు. అక్టోబర్‌లో సగం ఇచ్చారు. నవంబర్‌లో సగంలో సగం ఇచ్చారు. డిసెంబర్‌లో అసలు ఇవ్వలేదు. ప్రజల నుండి మాపై ఒత్తిడి పెరుగుతోంది. పంచదారను మేము అమ్మేసుకుంటున్నాం అని ఆరోపిస్తున్నారు. అధికారులు దీనిపై త్వరగా స్పందించి తగు చర్యలు తీసుకోవాలి.

## ఉద్యోగ సంఘాలంటే రెండేనా..?

హైదరాబాద్, డిసెంబర్ 12, :తెలంగాణ ఉద్యమ సమయంలో అనేక ఉద్యోగ సంఘాలు చురుకుగా పనిచేశాయి. తెలంగాణ ఏర్పాటైన తర్వాత కూడా అంతే యాక్టివ్‌గా ఉన్నాయి. కానీ.. ఆ రెండు సంఘాలకే ప్రాధాన్యం ఇవ్వడంపై.. మిగతావాళ్లు కత్తులు నూరుతున్నారట. ఉద్యమంలో పాల్గొన్నవారిపై ఈ వివక్ష ఏంటని ప్రశ్నిస్తున్నారు.ఓడ దాటేదాక ఓడ మల్లన్న.. ఓడ దిగాక బోడి మల్లన్నలా తమ పరిస్థితి మారిందని తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసిన కొన్ని ఉద్యోగ సంఘాలు వాపోతున్నాయి. రాష్ట్రంలో పదుల సంఖ్యలో ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు ఉన్నాయి. ప్రభుత్వ వర్గాలు మాత్రం అన్ని సంఘాలను ప్రస్తుతం పరిగణనలోకి తీసుకోవడం లేదు. అసలు రాష్ట్రంలో ఇన్ని సంఘాలు అవసరమా అని అసంతృప్తి వ్యక్తం చేసిన సందర్భాలు ఉన్నాయి. అప్పటి నుంచి ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలలో ఒకటి రెండింటికి మాత్రమే ప్రాధాన్యం దక్కుతోంది.పీఆర్సీపై వివిధ ఉద్యోగ సంఘాలను పిలిచి అభిప్రాయాలు తీసుకున్నారు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి. అప్పుడే కొన్ని సంఘాలను పిలవకపోవడంపై అభ్యంతరాలు వ్యక్తం అయ్యాయి. సీఎస్‌తో సమావేశాలకు వెళ్లిన మరికొన్ని సంఘాలు వ్యతిరేకంగా మాట్లాడాయి. దీంతో ఉద్యోగ సంఘాల తీరుపై నాడు చర్చ జరిగింది. ఉద్యోగ అంశాలపై టీజీవో, టీఎన్జీవో నేతలను.. టీచర్ల సమస్యలపై ఖఖీజ నేతలను మాత్రమే పిలిచి మాట్లాడే పరిస్థితి ఉంది. ఈ వైఖరిపై ఇతర సంఘాలు మండిపడుతున్నాయి.తాజాగా రాష్ట్రపతి కొత్త ఉత్తర్వుల ప్రకారం.. ఉద్యోగ విభజన గైడ్‌లైన్స్ ఫైనల్ చేసే విషయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేవలం రెండు ఉద్యోగ సంఘాలనే పిలిచి చర్చించారు. ఉద్యోగ కేటాయింపు సందర్భంగా ఏదైనా సమస్యలు వస్తే టీజీవో, టీఎన్జీవోలతోపాటు గుర్తింపు పొందిన యూనియన్లతో చర్చించాలని గైడ్‌లైన్స్‌లో ప్రస్తావించింది ప్రభుత్వం. ఈ వైఖరి మిగతా సంఘాలకు పుండుమీద కారం చల్లినట్టు అయిందట. తెలంగాణ ఉద్యమ సమయంలో ఆ రెండు సంఘాలే పాల్గొన్నాయా? అని ప్రశ్నిస్తున్నాయి. పైగా తెలంగాణ వచ్చాక ఒక్క సంఘానికి కూడా గుర్తింపు ఇవ్వలేదని.. అసలు ఆ ప్రక్రియే చేపట్టకుండా గుర్తింపు సంఘాలు అని ప్రస్తావించడం ఆశ్చర్యంగా ఉందని చెబుతున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గుర్తింపు ఉన్న సంఘాలకు తెలంగాణలో కూడా గుర్తింపు ఇవ్వాలన్న డిమాండ్ పెండింగ్‌లో ఉందని గుర్తు చేస్తున్నాయి. ఇదే అంశంపై ఒక సంఘం.. సీఎస్‌కు లేఖ కూడా రాసింది.ఉద్యోగ సంఘాలపట్ల వివక్ష వెనక కుట్ర ఉండొచ్చన్నది కొందరి అనుమానం.

# భీమవరం పట్టణానికే మణిహారం అండర్ టన్నెళ్లు

## ఫలించిన ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ కృషి

## ముందు చూపుతోనే బైపాస్ రోడ్డు నిర్మాణం

## ఎమ్మెల్యే గ్రంధిని అభినందిస్తున్న ప్రజలు





భీమవరం, డిసెంబర్ (12 ప్రజాపాలన ప్రతినిధి) : భీమవరం పట్టణానికి మణిహారంగా నాలుగు రైల్వే అండర్టన్నెళ్లు నిర్మాణం జరుగుతున్నాయి. వచ్చే ఏడాది ఫిబ్రవరిలోగా వీటి పనులు పూర్తయి వినియోగంలోకి రానున్నాయి. వీటి నిర్మాణానికి ముఖ్య కారకులైన శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ కృషి ఫలించింది. రైల్వే డబ్లింగ్ పనులలో భాగంగా భీమవరం పట్టణంలో ఉన్న రైల్వేగేట్లను మూసివేయాలని రైల్వేశాఖ అధికారులు నిర్ణయించారు. ఈగేట్లు మూతపడితే ఒకటి, రెండు, మూడు వార్డుల ప్రజలకు పట్టణం దూరమై ప్రజలు ఇబ్బందులు పడేవారు. అదే సమయంలో గ్రంధి శ్రీనివాస్ శాసనసభ్యులుగా ఎన్నిక కావడంతో రైల్వే ఉన్నత అధికారులు ఆనాడు స్థానిక క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యున్ని కలిసి గేట్ల మూసివేత విషయంపై చర్చించారు. గేట్లను మూసివేయుడంవలన ప్రజలు అన్ని విధాలుగా ఇబ్బందులు పడతారని పట్టణపరిధిలో రైల్వే గేటు ఉన్న ప్రతిచోటా అండర్ టన్నెల్ నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ రైల్వే అధికారులకు సూచించారు. అయితే ఇప్పటికిప్పుడు వాటి నిర్మాణం జరగాలంటే శాఖాపరంగా అనేక సర్వేలు చేయాల్సిఉందని అంతేకాకుండా వీటి నిర్మాణానికి నిధులు మంజూరు విషయంలో కూడా జాప్యం జరిగే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. అయితే అండర్ టన్నెళ్ళ నిర్మాణం జరగాల్సిందేనని శాసనసభ్యులు గట్టిగా పట్టుబట్టి రైల్వే ఉన్నతాధికారులతో మాట్లాడారు. డబ్లింగ్ లైన్ వల్ల ప్రజలు ఇబ్బంది పడకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఉన్నతాధికారులకు నచ్చజెప్పి వీటిని మంజూరు చేయించారు. అంతేకాకుండా అండర్ టన్నెళ్ళకు రెండు వైపులా రోడ్లు నిర్మించాలని ఆయన సూచించారు. దీంతో నేడు ఈపనులు వేగవంతంగా జరుగుతున్నాయి. ఈ పనులన్నీ పూర్తయితే పట్టణం ఉత్తరదిశగా కూడా అభివృద్ధిచెందే అవకాశం ఉంది. శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ విజన్ ఉన్న నేత అని 2004లోనే నిరూపించుకున్నారు. ఆనాడు మొదటిసారి ఎమ్మెల్యేగా ఉన్నసమయంలో అప్పటికే ఆగిపోయిన యనమదుర్రు డ్రైన్ పై వంతెనను నిర్మించడంతో పాటు బైపాస్ రోడ్డు కూడా నిర్మించారు. పట్టణంలో పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని ముందుచూపుతో ఆనాడు వంతెన, బైపాస్ రోడ్డు నిర్మాణం చేయగా నేడు పట్టణంలోని అండర్ టన్నెళ్ళద్వారా వాహనాలు బైపాస్ రోడ్డుకి వెళ్లే విధంగా అనుసంధానం చేశారు. దీనికి సంబంధించి మెంటేవారితోట రోడ్డు విస్తరణ పనులు త్వరలో చేపట్టనున్నారు. కాగా భారీ వాహనాలు వెళ్లేందుకుగాను సిఎంఆర్ షాపింగ్ మాల్ వెనక పెద్ద అండర్టన్నెల్ నిర్మాణం జరుగుతుంది. పట్టణ అభివృద్ధికి దోహదపడేలా అండర్ టన్నెళ్ళను నిర్మించడంతో ప్రజలు శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాసును అభినందిస్తున్నారు. గరగపర్రురోడ్డులోని రైల్వే గేట్ వద్ద గతంలో ఆర్ఓబి నిర్మాణానికి సంబంధించి ప్రతిపాదనలు జరిగాయి. కానీ దీని నిర్మాణానికి సంబంధించి గేటు ఇవతలఉన్న రోడ్డు పొడవు సరిపోవడం లేదని రైల్వే ఉన్నత అధికారులు ఈ ప్రతిపాదనను ప్రక్కన పడేశారు .కానీ నేడు తిరిగి ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఆర్ఓబికి బదులుగా ఈప్రాంతంలో భారీ అండర్ టన్నెల్ నిర్మించాలని రైల్వే ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపడం జరిగింది. యనమదుర్రు డ్రెయిన్ కు ఈప్రాంతం ఆనుకొని ఉండడంతో అండర్ టన్నెల్ కు అవకాశంలేదని ముందుగా రైల్వే ఉన్నత అధికారులు చెప్పడం జరిగింది .కానీ అత్యాధునిక టెక్నాలజీతో అండర్టన్నెల్ నిర్మించవచ్చు అని పేర్కొంటూ కొన్ని డిజైన్లను ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఉన్నతాధికారులకు పంపించి మరోసారి చర్చించడంతో ఎట్టకేలకు ఈప్రాంతంలో కూడా భారీ అండర్ టన్నెల్ మంజూరయింది .కాగా ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఒక విజన్ తో భీమవరం పట్టణ అభివృద్ధికి చర్యలు తీసుకుంటుండగా వీటి ప్రభావం మొత్తం నియోజకవర్గ ప్రజలకే కాకుండా ఇతర నియోజకవర్గాల ప్రజలకు కూడా ప్రయోజనకరంగా మారింది. గతంలో బైపాస్ రోడ్డు నిర్మించి ఉండకపోతే నేడు పెరిగిన ట్రాఫిక్ తో ప్రజలు నానా ఇబ్బందులు పడేవారు అని వేరే చెప్పనక్కర్లేదు. నేడు అండర్టన్నెల్ ల నిర్మాణం కూడా జరుగుతున్న నేపథ్యంలో పట్టణంలోని ట్రాఫిక్ ను వీటి ద్వారా కూడా బైపాస్ రోడ్డు కు పంపించి అక్కడ నుండి జాతీయ రహదారి కి వాహనాలను మళ్లించవచ్చు. గతంలో లో అండర్టన్నెల్ లకు రెండు వైపులా పెద్దఎత్తున చెత్తా,చెదారం ఉండేది. కానీ రెండు ప్రక్కల రోడ్ల నిర్మాణం జరిగేలా చర్యలు తీసుకోగా నేడురోడ్డు పనులు చురుకుగా సాగుతున్నాయి .రోడ్ల నిర్మాణం అనంతరం ఈ ప్రాంతాన్ని అత్యంత సుందరంగా తీర్చిదిద్దేందుకు కూడా ఆయన చర్యలు తీసుకోవడం జరిగింది.



## అభివృద్ధి కావాలంటే చంద్రబాబు రావాలి: తోట సీతారామలక్ష్మి

భీమవరం, డిసెంబర్ 12 (ప్రజాపాలన ప్రతినిధి) : పట్టణ తెదేపా అధ్యక్షుడు వేంద్ర శ్రీనివాస్ అధ్యక్షతన 14,15,16,23,24 వార్డుల ప్రజా సమస్యలపై చర్చా వేదిక నిర్వహించారు. ఈకార్యక్రమానికి హాజరైన నరసాపురం పార్లమెంట్ టిడిపి అధ్యక్షురాలు భీమవరం నియోజకవర్గ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ వల్ల ఎటువంటి అభివృద్ధిలేక రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని రాష్ట్ర అభివృద్ధి కావాలంటే చంద్రబాబు కావాలని రానున్న ఎన్నికలలో తెలుగుదేశంపార్టీకి మద్దతు తెలపాలని కోరారు. రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి మాట్లాడుతూ పక్క రాష్ట్రాల్లో పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గించినా రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరితో ఉండడంవల్ల నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటాయని ధరలు అదుపు చేయలేని చేతగాని ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని పరిపాలించడం దురదృష్టకరమన్నారు. రాష్ట్ర కార్యదర్శి కోళ్ళ నాగేశ్వరరావు మాట్లాడుతూ భీమవరం నియోజకవర్గంతోపాటు భీమవరం మున్సిపాలిటీలో తెలుగుదేశం పార్టీ హయాంలోనే ఎక్కువ అభివృద్ధి పనులు జరిగాయని త్వరలో రానున్న మున్సిపల్ ఎన్నికలలో తెదేపా అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పట్టణ కన్వీనర్ వేంద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలలో 39 వార్డుల విజయానికి ప్రతి కార్యకర్త, నాయకులు కష్టించి పని చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర మహిళా కార్యనిర్వాహక కార్యదర్శి మాదాసు కనకదుర్గ, పార్లమెంట్ మహిళా ఉపాధ్యక్షురాలు సయ్యద్ నసీమాబేగం, పట్టణ మహిళా అధ్యక్షురాలు ఎండి షబీనా, నాయకులు ఎద్దు ఏసుపాదం, మైలాబత్తుల హైజాక్ బాబు, చేల్లబోయిన సుబ్బారావు, గంటా త్రిమూర్తులు, పడమట సోమేశ్వరరావు, పాలా శ్రీరామదాసు, ఎర్రా వెంకట సత్యనారాయణ, ఎండీ ఫిరోజ్, కొంద్రు%అ%శ్రీనివాస్, దొంగ వెంకటేశ్వరరావు, నేదునూరి గంగాధరం, మద్దుల మావుళ్ళయ్య, భీమవరపు పెద్దిరాజు, పడమట నరసింహమూర్తి, మరపట్ల శ్యాంబాబు, మద్దుల మూర్తి, జవ్వాది కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో మరో పాదయాత్ర ప్రారంభం

తిరుపతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మరో పాదయాత్ర ప్రారంభమైంది. అంధులకు చట్టసభల్లో ఒక శాతం రిజర్వేషన్ అమలు చేయాలంటూ. నారాయణాద్రి నుంచి ఇంద్రకీలాద్రి వరకు అంధుల పాదయాత్ర జరగనుంది. ప్రకాశం జిల్లాకు చెందిన పొన్నలూరి శ్రీనివాస ఫణి అధ్వర్యంలో ఈ పాదయాత్ర ప్రారంభమైంది. 415 కిలోమీటర్ల మేర అంధులు పాదయాత్ర చేయనున్నారు. జనవరి 26న విజయవాడకు పాదయాత్ర చేరుకోనుంది.



## అరిపుల్లా కాలనీలోని మురుగు కాలువ నిర్మాణం తక్షణమే చేపట్టాలి: 38వార్డు కౌన్సిలర్ జంగా సుజాత



చిలకలూరిపేట (ప్రజాపాలన ప్రతినిధి)పట్టణంలోని 38వ వార్డు అరిపుల్లా కాలనీలో ఇటీవల సిసి రోడ్డు నిర్మాణం జరిగింది. ఈ సిసి రోడ్డు వేసినప్పుడు సదరు కాలువ నిర్మాణం చేపట్టాలేదని,మురుగు నీటి పారుదలకు తగిన సౌకర్యం కల్పించకపోవడంతో ఇప్పుడు రోడ్డుకు ఇరువైపులా మురుగునీరు నిల్వ ఉంటుందని. ఆలా ఉండటం వలన భారీ స్థాయిలో దోమలు, పాములు, కాలువలో చేరుతున్నాయని,అదే విధంగా దుర్వాసన వస్తున్నాయని, అంటువ్యాధులు ప్రబలుతున్నాయని, జ్వరాలు వస్తున్నాయని స్థానిక 38వ వార్డు కౌన్సిలర్ జంగా సుజాత అన్నారు. సిసి రోడ్ ను పరిశీలించి, వార్డులోని ప్రజల ఆవేదనను తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపల్ అధికారులు తక్షణమే మురుగు కాలువ నిర్మాణం చేపట్టాలని రోడ్డుకు ఇరువైపులా పిచ్చి చెట్లను, మొక్కలను తొలగించాలని అన్నారు. మురుగునీరు నిల్వ లేకుండా తగిన ఏర్పాటు చేయాలని కోరారు. మున్సిపల్ అధికారులు ,సంబందిత అధికారులు ప్రజారోగ్యంపై దృష్టిపెట్టాలని,అదేవిధంగా మున్సిపల్ అధికారులకు ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జంగా వినాయక రావు, షేక్ నాగూర్ మీరా వలి, రాజు, అరికట్ల భూలక్ష్మి, త్రివేణి , వార్డు ప్రజలు తదితరలు పాల్గొన్నారు.

## వస్త్రాలంకరణ వేడుకకు హాజరైన వంశీ



గన్నవరం, ×ప్రజాపాలన ప్రతినిధి, డిసెంబర్ 12 : సూరంపల్లి వ్యవసాయ సహకార బ్యాంక్ చైర్మన్ తులిమిల్లి ఏడుకొండలు మనవడు,మనమరాలు నూతన వస్త్రాల కార్యక్రమునకు ముస్తాబాద శ్రీ రామలింగేశ్వర స్వామి కళ్యాణ మండపమునకు విచ్చేసిన గన్నవరం శాసనసభ్యులు వల్లభనేని వంశీ మోహన్ మరియు గ్రామ పార్టీ అధ్యక్షులు కైలే శివ కుమార్, మాజీ బ్యాంక్ ప్రసిడెంట్ మేచినేని బాబు ముస్తాబాద గ్రామ సర్పంచ్ వేము రాధా కృష్ణ గన్నవరం జడ్.పి.టి.సి అన్నవరపు ఎలిజిబెత్ రాణి జిల్లా ప్రధాన కార్యదర్శి తోట వెంకయ్య తదితరులు హాజరై చిన్నారులను ఆశీర్వాదించారు.

## జిల్లా పరిషత్ సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చిర్ల



రావులపాలెం(ప్రజాపాలన ప్రతినిధి) : తూర్పు గోదావరి జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ మరియు శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రజా పరిషత్ తో తనకు 20 సంవత్సరాల అనుబంధం ఉందని, 2001లో మొట్టమొదటిసారి జడ్పీటీసీ గా ఈ సభలో అడుగుపెట్టడం జరిగింది అని పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.రాష్ట్ర శాసనసభలో కూడా సభ్యులు ఏదైనా సమస్య లెవనెత్తితే దానికి సంబంధించి వివరాలు తెప్పించుకున్న తరువాత నే వివరణ ఇవ్వడం జరుగుతుంది అని అదే జిల్లా పరిషత్ లలో సభ్యులు సమస్య ఏదైనా లెవనెత్తితే అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉండి సంబంధిత అధికారి అక్కడే వివరణ ఇస్తారని సభ్యులందరరూ ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని కోరారు.

## సహాయ సేవాసంస్థ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ





కావలి, డిసెంబర్ 12, ప్రజాపాలన ప్రతినిధి:పట్టణంలోని షాజీమంజిల్లో శనివారం సహాయ సేవాసంస్థ 22 వ వార్షికోత్సవ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు 1సయ్యద్ షరీఫ్ ఆధ్వర్యంలో కార్తికేయ ,అబ్జల్ ,రషీద్ ,వీరరాఘవులు ,స్థాలినా ,వెంకట్రావు ,తోట శేషయ్య ,వెంకట రామిరెడ్డి సహాయంతో 250 మంది కుష్టు రోగుల కు ,వృద్దులకు ,వితంతులు ,వికలాంగులకు దుప్పట్లు పంపిణీ చేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీతారామయ్య పాల్గొని దుప్పట్లు పంపిణీ చేశారు.సంస్థ అధ్యక్షుడు సయ్యద్ షరీఫ్ మాట్లాడుతూ ప్రతి ఏటా ఇలాంటి కార్యక్రమాలు చేపడతామని అన్నారు. నిరుపేదలకు సహాయం చేయటం సంతోషంగా ఉందని తెలియజేశారు. దుప్పట్లు సహాయం అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.


PAY BACK TO SOCIETY SNEHA CLUB

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao
DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu
Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao
Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

ప్రజాపాలన
సంపాదకీయం
సోమవారం 13, డిసెంబరు 2021

## ఉద్యమాభినందనలు

మట్టి మనుషులే గెలిచారు. వ్యవసాయ చీకటి చట్టాలను తుద ముట్టించిన విజయోత్సాహంతో కనీస మద్దతు ధర చట్టం కోసం మరో ఉద్యమానికి అన్నదాతలు నడుం బిగించారు. పోరాటానికి ముగింపు లేదంటూ ఉద్యమ దివిటీలు వెలిగించారు. కార్పొరేట్ కంపెనీలకు వ్యవసాయాన్ని గంపగుత్తగా కట్టబెట్టే పన్నాగంతో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వినాశకర చట్టాలను, విద్యుత్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ కనీస మద్దతు ధర కోసం చట్టం చేయాలని డిమాండ్ చేస్తూ 2020 నవంబరు 26న ఢిల్లీ సరిహద్దుల్లో ప్రారంభించిన అన్నదాతల ఆందోళనలు నేటితో ఫలించాయి. కష్టజీవుల కష్టార్జితాన్ని కార్పొరేట్ బొక్కసాలకు దోచిపెట్టేసి అటు రైతుల హక్కులనే కాకుండా ఇటు ప్రజల ఆహార భద్రత హక్కును కూడా కాలరాయాలని చూసిన పాలకుల దుర్నీతిని ఎండగట్టిన ఈ మహోజ్వల ఉద్యమాన్ని ధీరోచితంగా సాగించిన అన్నదాతలకు జేజేలు. దేశానికి వెన్నెముకైన రైతాంగం, వ్యవసాయ కార్మికులు సమరశంఖారావం పూరించిన రోజు నుంచీ అండదండలనందిస్తూ సమస్త కార్మికవర్గం రైతుల పోరాటానికి వెన్నెముకగా కష్టజీవుల ఐక్యతను చాటింది. ఇటీవల కాలంలో నయా ఉదారవాద విధానాలకు వ్యతిరేకంగా ఇన్ని లక్షల మంది ప్రజలు ఇంత సుదీర్ఘ కాలం సాగించిన ప్రజా పోరాటం మరొకటి లేదు. అంతర్జాతీయ సమాజం నుండి ఈ పోరాటానికి వెల్లువెత్తిన సంఘీభావమే ఇందుకు నిదర్శనం. ప్రపంచ చరిత్రలో చిరస్మరణీయ ఉద్యమాల జాబితాల్లో ఢిల్లీ అన్నదాతల ఉద్యమం కూడా అగ్రశ్రేణిలో నిలుస్తుంది. అందరికీ అన్నం పెట్టే చేయి అవసరమైతే ఉద్యమ జెండా కూడా చేపట్టి ధీరత్వాన్ని చాటుతుందనడంలో సందేహం అక్కర్లేదని చాటి చెప్పిన చారిత్రక ఘట్టాల్లో రైతుల ఉద్యమం నిలుస్తుంది. 'కొడితే ఏనుగు కుంభస్థలాన్ని కొట్టాలి' అని ఢిల్లీ పెద్దల మెడలొంచిన ఈ పోరాటం ఎన్నో విధాల ప్రత్యేకమైనది. సంఘం కట్టడం, ఐక్యత చాటడం, పాలకుల కుట్రలను సంఘటితంగా తిప్పికొట్టడం, లౌకికతత్వం, మెజార్టీ నిర్ణయాన్ని అమల్జేయడం, క్రమశిక్షణతో అత్యంత ప్రజాస్వామ్యయుత పద్ధతుల్లో హింసకు ఏమాత్రం తావు ఇవ్వకుండా ఈ ఉద్యమం సాగింది. ఈ పోరాటాన్ని అణిచేసేందుకు పాలకులు పన్నిన కుట్రలు అన్నీ ఇన్నీ కావు. అయినా రైతే గెలిచాడు. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 500 పైబడి రైతు సంఘాలు సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్.కె.ఎం) పేరిట ఒకే గొడుగు కిందకు రావడం అసాధారణమైన విషయం. సేద్యం పనుల్లో సగానికి పైగా మహిళలే. ఢిల్లీ ఉద్యమంలోనూ వారు తమ శక్తిని చాటారు. పురుషులకు ఏమాత్రం తీసిపోకుండా పోరు సల్పారు. ఉద్యమ బలోపేతానికి బీజాలు నాటిన మరో విశేషమైన లక్షణం ఈ పోరాటం ఆసాంతం లౌకికవాద పద్ధతుల్లో సాగడం. రైతు ఉద్యమాన్ని కులం పేరిటో, మతం పేరిటో పరిమితం చేసి చిదిమేయాలని కేంద్రం తలచినా ఆ కుట్రలను తుత్తునియలు చేసింది ఉద్యమానికి ఉన్న ఈ లౌకిక లక్షణమే. భారత్ బంద్ సహా సంయుక్త కిసాన్ మోర్చా ఇచ్చిన అన్ని ఉద్యమ పిలుపుల్లోనూ సమస్త ప్రజానీకం భాగస్వాములై ప్రజాపోరాటంగా చాటాయి. అన్నిటికీ మించి కార్పొరేట్ శక్తులను నేరుగా ఢకొట్టడం రైతు ఉద్యమ ప్రత్యేకత. కార్పొరేట్ శక్తులకు, పాలకుల మధ్య ఉన్న అనుబంధాన్ని బట్టబయలు చేయడంతో పాటు అదానీ, అంబానీ సంస్థల ఉత్పత్తులను బహిష్కరించాలని పిలుపునివ్వడం సామాన్యమైన విషయం కాదు. ఖలిస్తానీలు, మావోయిస్టులు, పాకిస్తాన్, చైనా ఉసిగొల్పితేనే రైతులు రంగంలోకి దిగారంటూ ప్రభుత్వ అనుకూల మీడియా దుమ్మెత్తి పోసినా కష్టజీవులు చలించలేదు. దాదాపు 90 రోజుల పాటు లక్షలాది మంది రైతులు ఢిల్లీని ముట్టడించినా ఆ ముట్టడి ప్రశాంతంగా అత్యంత ప్రజాస్వామ్యయుతంగా సాగిందంటే అది శ్రమజీవుల క్రమశిక్షణకు ప్రతీక. గణతంత్ర దినోత్సవం రోజున ఎర్రకోట సాక్షిగా కేంద్ర ప్రభుత్వం కుట్ర పూరితంగా హింసాకాండకు బరితెగించినా కర్షకలోకం సంయమనం పాటించిందే తప్ప ఆవేశాలకు పోయి ఉద్యమాన్ని చేజారనీయలేదు. భాష్పవాయు గోళాలు, నీటి ఫిరంగులు, లాఠీఛార్జీలు, జనవరి 26న జరిగిన ప్రభుత్వ ప్రాయోజిత హింసాకాండ, విచ్చలవిడి అరెస్టులు, రైతు నేతల పైనా, ప్రముఖ పాత్రికేయుల పైనా ఎఫ్ఐఆర్ లు, పర్యావరణ కార్యకర్తల అరెస్టులు, న్యూస్ క్లిక్ వంటి స్వతంత్ర మీడియా పోర్టల్లపై ఇ.డి దాడులు, ఉద్యమిస్తున్న రైతులను మంత్రి కుమారుడు కాన్వారుతో తొక్కించి చంపేయడం వంటి ఎన్ని దారుణాలకు పాల్పడినా రైతే నిలిచి గెలిచాడు. కార్మికలోకం అండదండలతో సంఘటితంగా, ఐక్యంగా పోరాడి మహత్తర విజయాన్ని సాధించిన కర్షక లోకానికి ఉద్యమాభినందనలు.

# కుయుక్తుల వేటలో మోడీ బెంబేలు



యు.పి ఎన్నికలలో అరవై శాతం వరకూ రైతాంగ ఓట్లు నిర్ణయాత్మక పాత్ర హిస్తాయి. పంజాబ్కే రైతు ఆందోళన పరిమితమని తప్పుడు ప్రచారం చేసిన కేంద్రం యు.పి కోసం ఈ నిర్ణయం తీసుకోవడం గమనించదగింది. అయితే యు.పి, ఉత్తరాఖండ్ తెరారు ప్రాంతంలో సిక్కులు ఎక్కువ గనక, పంజాబ్లో అచ్చంగా వారే గనక గురుగోవింద్ సింగ్ ఆరాధన దినాన ప్రధాని ఇది ప్రకటించారు. పైగా కర్తార్పూర్, గురుద్వారా గురించి కూడా మాట్లాడారు. దీనంతటి వెనక రాజకీయ తాపత్రయం, మతపరమైన వ్యూహం సుస్పష్టం. అంతా తమ ప్రయోజకత్వం / తామే భువి కధినాథులమని / స్థాపించిన సామ్రాజ్యాలూ / నిర్మించిన కృత్రిమ చట్టాల్ / ఇతరేతర శక్తులు లేస్తే / పడిపోయెను పేకమేడలై / పరస్పరం సంఘర్షించిన / శక్తులలో చరిత్ర పుట్టెను. ఈ వాక్యాలు చారిత్రిక సత్యాలు. చరిత్రకు సంబంధించిన సత్యాలు. ఎప్పుడూ చరిత్ర ఈ సత్యాలకు సాక్ష్యమనుకుంటే రైతు వ్యతిరేక శాసనాలపై తోక ముడిచిన మోడీ ప్రభుత్వ తీరు తాజా ఉదాహరణ. ఏడాది పైన పోరాడి విజయవంతంగా విరామ గీతం పాడిన రైతు సంఘాల విజయోత్సవ సంరంభమే సాక్ష్యం. 2015లో భూసేకరణ చట్టాన్ని సవరించి కూడా అమలు చేయకుండా వెనక్కు తీసుకున్న ఉదంతం మొదటిదైతే అదే భూమికి, భూమి బిడ్డలకు సంబంధించిన ఈ అతి పెద్ద వెనకంజ రెండవది. కాకపోతే అప్పటికి ఇప్పటికి పరిస్థితులలో చాలా తేడా. మోడీ ప్రభుత్వ పట్టు, బిజెపి పాచికలు పారడంపై ఇప్పుడు పుట్టెడు సందేహాలు. వారికీ, వారి గురుతుల్యమైన ఆర్.ఎస్.ఎస్ వారికీ! రాజును మించిన రాజభక్తుల్లా ఇప్పటికీ ఈ శాసనాలను సమర్థించే ఆర్థిక నిపుణులు సరళీకృత మేధావులను అలా వుంచితే ఏలినవారికి మాత్రం ఒకటే గుబులు. ఏడాది చూసినా ఏమీ పాలుబోక ఈ శాసనాలు వెనక్కు తీసుకున్నాం గాని దీనివల్ల నిజంగా మనకు ఫలం దక్కుతుందా? అని. కేంద్రంలో, రాష్ట్రాలలో, పార్లమెంటులో, మీడియాలో, రాజకీయ వర్గాలలో ఇదే చర్చ. ఉద్యమాలపై విశ్వాసం పెంచి ఉత్తేజం కలిగించిన ఈ పోరాట భాగం చూడకుండా కేవలం రాజకీయ అవసరాల కోసం యు.పి ఎన్నికల కోసం వెనక్కు తీసుకోవడం వరకే మాట్లాడే ప్రబుద్ధుల గురించి చెప్పేదేం వుండదు. ఎందుకంటే ఈ సుదీర్ఘ దీక్షాయుత పోరాటం, ఇన్ని వందల మంది బలిదానం, ఇంత ప్రభావశీల ప్రజా చైతన్యం లేకుంటే కేవలం ఎన్నికల కోసం దిగివచ్చేవారా? ఏదో చిట్కా ప్రయోగించి ప్రహసనం నడిపేవారు కాదా? ఈ విజయాన్ని మనస్ఫూర్తిగా అభినందించి ఆనందించలేని వారి ప్రజాస్వామ్య స్ఫూర్తి ప్రశ్నార్థకమే. ఈ విధంగా ఉద్యమాల ఒత్తిడితో ఇంత ప్రగతిశీల శాసనాలను వెనక్కు తీసుకుంటే ఈ దేశ ఆర్థిక భవిష్యత్తు ఏమైపోతుందని గుండెలు బాదుకునే కుబేర బుద్ధులనూ కుటిల వ్యాఖ్యాతలనూ అసలు ఖాతరు చేయనవసరం లేదు. కేంద్రం లిఖితపూర్వకంగా హామీ ఇచ్చిన అయిదు అంశాల అమలు తీరును చూసి 2022 జనవరి 15న తుది నిర్ణయం తీసుకుంటామని సంయుక్త కిసాన్ మోర్చా ఇప్పటికే ప్రకటించింది గనక ఏమైనా తేడాలొస్తే వారే చూసుకుంటారు. కానీ ఈ నేపథ్యంలో రాజకీయాలు ఎలా పరిణమించనున్నాయనేది కూడా ఇప్పటికే సూచనగా అర్థమవుతుంది.

**సమగ్రంగా చర్చించే ధైర్యమే లేదు !**

ఏ ప్రభుత్వమైనా సరే తన నిర్ణయం ప్రజల మెప్పు పొందుతుందనుకుంటే గొప్పగా ప్రకటిస్తుంది. కాని మోడీ సర్కారు వ్యూహాత్మకమని చెప్పే ఈ శాసనాల రద్దు నిర్ణయాన్ని చడీ చప్పుడు లేకుండా ఆమోదింపచేసుకుంది. సభలో సమగ్రంగా చర్చించే సాహసం కూడా చేయలేకపోయింది. మన్కీ బాత్ వరవడిలో మోడీజీ తనదైన కవరప్తో ప్రకటించి చేతులు దులుపుకున్న తతంగమే పార్లమెంటులోనూ పునరావృతమైంది. ఎందుకంటే అనివార్యమై రద్దు చేసుకున్నా అనేక అపరాధాలకు అమానుషాలకు అద్యతన భావిలో వచ్చే అవస్థలకు ఈ ప్రభుత్వం సమాధానమిచ్చుకోవలసి వుంటుంది. ప్రతిపక్షాలు వాటిని నిలదీస్తే సమర్థించుకోగల సత్తా లేదు. అర్థమనస్కంగా చేసిన నిర్ణయాన్ని ఆత్మవిశ్వాసంతో వాదించగల సందర్భమూ కాదు. అందుకే 'మమ' అనిపించి మరుగుకు తోసేశారు. రాజ్యసభలో అప్రజాస్వామిక సస్పెన్షన్లు కొనసాగిస్తూనే వున్నారు. ఉద్యమాలను గౌరవిస్తే మరిన్ని వస్తాయి. చేసింది తప్పంటే మొదటికే మోసం. అందుకే గప్చిప్గా సరిపెట్టేశారు. సర్పయాగంలో తక్షకుడికి ఎక్కుపెడితే ఇంద్రపీఠమే కదిలినట్టు ఈ రైతాంగ పోరాటం రేపు మోనిటైజేషన్ మోతను వెనక్కు కొడుతుందని కేంద్రం భయం. అప్పుడు కార్పొరేట్లు అస్సలస్సలు క్షమించే ప్రసక్తి వుండదు. ఇప్పటికే వారు మోడీ భజనను పునరాలోచించుకుంటూ అడుగుజారిన ఈ సర్కారు తమకు మాటిచ్చిన మార్పులన్నీ చేయగలదా అని సందేహించడం మొదలెట్టారట. దీనికి తోడు ఎన్నికల సర్వేలు కూడా హెచ్చరికగానే వున్నాయి. యు.పి లో అరకొరగా బయిటపడతారనీ, పంజాబ్ చేజారి పోతుందని తేల్చేశాయి. ఈశాన్యంలో మణిపూర్ గెలుస్తారన్నా ఈ మధ్య నాగాలాండ్లో కాల్చివేత ఉదంతం ఒక కుదుపులా దేశాన్ని కలవరపర్చింది. రెండు రాష్ట్రాల మధ్య వైరుధ్యాలున్నా పక్కనే ప్రభావం ఎలా వుంటుందో ఆందోళనకరమే. ఈశాన్యం మొత్తం అత్తెసరు మెజారిటీలు, అతుకుల బొంత కూటములతో అదుపు లోకి తెచ్చుకున్నామని గొప్పలు పోయే బిజెపి కి ఇది ప్రతికూల పరిణామం. గతంలో లఖింపూర్ ఖేరి ఉదంతం నుంచి బయిటకు రావాలని చూస్తున్న ఆ పార్టీ మరింత క్రూరంగా జరిగిన ఈ సామూహిక కాల్పుల మరణాలపై సమాధానం చెప్పుకోలేకపోవడం దేశమంతటా కూడా ప్రభావం చూపిస్తుంది.

**యు.పి, పంజాబ్ మాటేంటి ?**

అందరి నోటా నానుతున్న యు.పి సంగతి తీసుకుందాం. రైతు వ్యతిరేక శాసనాలు వెనక్కు తీసుకోకుంటే వచ్చే ఎన్నికల్లో బిజెపి కి వ్యతిరేకంగా బహిరంగంగా ప్రచారం చేస్తామని రాకేష్ తికాయిత్ గతంలోనే హెచ్చరించారు. ఈ శాసనాల రద్దు తర్వాత కూడా దాన్ని వెనక్కు తీసుకోలేదు. మరింత చర్చించి ముందు ముందు నిర్ణయిస్తామని మాత్రమే అన్నారు. ఏదేమైనా ఇన్ని పరిణామాల తర్వాత బిజెపి తరపున ప్రచారం చేసే పరిస్థితి మాత్రం వుండదు. రైతులు హర్షించరు. యు.పి లో యోగి ఆదిత్యనాథ్ గెలుపుపైనే 2024లో మోడీ పునరాగమనం ఆధారపడి వుంటుందని గతంలో చెప్పి నాలుక కర్చుకున్న హోం మంత్రి అమిత్ షా రేపటి నుంచి అదే మాట మననం చేసుకోవలసిందే. యు.పి ఎన్నికలలో అరవై శాతం వరకూ రైతాంగ ఓట్లు నిర్ణయాత్మక పాత్ర వహిస్తాయి. పంజాబ్కే రైతు ఆందోళన పరిమితమని తప్పుడు ప్రచారం చేసిన కేంద్రం యు.పి కోసం ఈ నిర్ణయం తీసుకోవడం గమనించదగింది. అయితే యు.పి, ఉత్తరాఖండ్ తెరారు ప్రాంతంలో సిక్కులు ఎక్కువ గనక, పంజాబ్లో అచ్చంగా వారే గనక గురుగోవింద్ సింగ్ ఆరాధన దినాన ప్రధాని ఇది ప్రకటించారు. పైగా కర్తార్పూర్, గురుద్వారా గురించి కూడా మాట్లాడారు. దీనంతటి వెనక రాజకీయ తాపత్రయం, మతపరమైన వ్యూహం సుస్పష్టం. కాని ఇన్ని ఘోరాలు జరిగాక మోడీ గురు స్మరణకే వారు లోబడిపోరని కూడా బిజెపి కి బాగా తెలుసు. అందుకే మాజీ ముఖ్యమంత్రి కెప్టెన్ అమరీందర్ సింగ్తో జట్టు కట్టడానికి రంగం సిద్ధం చేసింది. అకాలీదళ్ కూడా తమతో వస్తుందని వారు లోపాయికారిగా ప్రచారం చేసుకుంటున్నారు. అయితే అకాలీలు ఈ శాసనాలపైనే ఎన్డిఏ నుంచి బయిటకు వచ్చారు గనక అది సంభవమా అనేది ప్రశ్నే. ప్రజలను ప్రత్యర్థులను తికమక పెట్టడానికి ఈ ప్రచారం పనికి వస్తుందని బిజెపి వ్యూహం. కాంగ్రెస్ కోలుకోలేకపోవడం పెద్ద లోపమైనా ఈ వాతావరణంలో గట్టెక్కగలదని అధిష్టానం నమ్ముతున్నట్టు చెబుతున్నారు. ఆప్ కూడా అక్కడ బోలెడు ఆశతో వుంది. ఏమైనా నాలుగు మాసాల తర్వాత ఎన్నికలలో యు.పి, పంజాబ్లలో ప్రభుత్వ నిర్ణయం మార్పు తేలేకపోతే తక్కిన రాష్ట్రాలలోనూ అంతిమంగా కేంద్రం లోనూ గడ్డు పరిస్థితి తప్పదని కొన్ని విశ్లేషణలు చెబుతున్నాయి.

**మోడీపై పెదవి విరుపులు**

దీనికి తోడు ప్రధాని మోడీ నాయకత్వ పటిమపై అంతర్గతంగా పెదవి విరుపులు పెరిగాయి. కీలక నేతలు, సీనియర్లు బాహాటంగానే అపహాస్యాలు మొదలెట్టారు. కార్పొరేట్ ఇండియా కూడా ఆయన ఒక్కడిపై ఆధారపడటం సరైందేనా అని ఆలోచనలో పడింది. అమెరికా లోనూ బైడెన్ ప్రభుత్వం ఆయనను ట్రంప్ స్థాయిలో హడావుడి చేయడం లేదు. చైనాతో సరిహద్దు వివాదం ఆధారంగా ఉద్వేగాలు రగిలించే ప్రక్రియ కూడా గతంలో వలె పనిచేయడం లేదు. దఫదఫాలుగా సాగుతున్న ద్వైపాక్షిక చర్చలలో ఉద్రిక్తతల ఉపశమనం వుంటున్నది. ఆర్థికంగా అమెరికాను తోసిరాజనగల శక్తిగా చైనా ఆవిర్భవించినట్టు నిర్ధారణ అయింది. కాగా భారత జిడిపిలో 87 శాతం అప్పులో మునిగివున్నట్టు తాజా అంచనాలు చెప్పాయి. అసలు భారతీయులే నిరాశలో జీవితం గడుపుతున్నట్టు నోబెల్ గ్రహీత అభిజిత్ బెనర్జీయే ప్రకటించారు. రాష్ట్రాలకు సంబంధించిన అంశాలన్నీ కీలకమైన భారీ డ్యాములతో సహా కేంద్ర గుప్పిట్లోకి తీసుకోవడంతో సమాఖ్య విధానం గురించీ ఆందోళన అందరిలో నెలకొంది. కోట్ల టన్నుల ధాన్యం గోదాముల్లో మగ్గిపోతుంటే రైతుల దగ్గర కొనుగోలు చేయని కేంద్రం విధానంపై కె.సి.ఆర్ వంటి ముఖ్యమంత్రులు కూడా ధర్నాలు చేయవలసి వస్తోంది. విద్యుత్ మీటర్ల చట్టం డిస్కంల ప్రైవేటీకరణ కూడా నిరసనకు దారితీస్తున్నాయి. మిత్రపక్షంగా వున్న జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ కూడా విశాఖ ఉక్కుపై నిరాహారదీక్ష చేయవలసి వస్తోంది. ఈ సమయంలో విశాఖ రైల్వే జోన్కు కూడా నిరాకరించిన కేంద్రం దేశమంతటా అసంతృప్తి మూటగట్టుకుంటున్నది. రాష్ట్రాల పట్ల ఈ నిరంకుశ వైఖరి శాసనసభల ఎన్నికల్లో ప్రభావం చూపకుండా వుండదు. ఎస్.పి, బి.ఎస్.పి వంటి ప్రాంతీయ పార్టీలే ప్రధాన ప్రత్యర్థులుగా వున్నచోట ఇది మరింత తీవ్రంగా తాకబోతుంది. ఆ పార్టీలు ఎలాంటి సమర్థ వ్యూహాలు అనుసరిస్తాయనే ప్రశ్న ఒకటైతే ప్రజల్లో వైముఖ్యం మాత్రం తీవ్రంగానే వుండటం బిజెపిని భయపెడుతున్నది. కరోనా గురించిన సందేహాలు గతంలోని చేదు అనుభవాలను వారికి గుర్తు చేసి మరింత భయాందోళనలలో ముంచెత్తుతున్నాయి. గతంలో మోడీ మాటల మాయాజాలం గతంలో వలె పనిచేయక కొత్త రూపాల కోసం, జపాల కోసం వెతుక్కుంటున్నారు. ఈ కుయుక్తుల వేటలో మరే దారుణ వ్యూహాలకు పాల్పడతారో అప్రమత్తంగా వుండవలసిందే. ఎందుకంటే అధికారం కోసం బిజెపి ఏదైనా చేయగలదు. అందుకు ఆర్.ఎస్.ఎస్ సహకరించగలదు కూడా !

# బీసీల చలో ఢిల్లీ

దేశవ్యాప్త జనగణనలో ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ కులాలను లెక్కిస్తూ, బీసీ కులాలను మాత్రం లెక్కించేది లేదని కేంద్రప్రభుత్వం చెబుతోంది. ఇది చాలా అన్యాయం. కాకా కలేల్కర్, బి.పి.మండల్ కమిషన్లు బీసీ కులం ఆధారిత గణాంకాలు చేపట్టాలని సిఫార్సుచేసినా, మన నల్లదొరల ప్రభుత్వాలు ఆ పనిచేయలేదు. దీనితో స్వాతంత్ర్యం వచ్చిన 75 సంవత్సరాల తర్వాత కూడా బీసీలకు రిజర్వేషన్ లో అన్యాయం జరుగుతోంది. బీసీల జనాభా 60శాతం ఉంటే, రిజర్వేషన్ మాత్రం అత్తెసరు 27శాతం అమలవుతోంది. 1931లో బ్రిటీష్ వాళ్ళు తీసిన బీసీ గణాంకాల ఆధారంగానే ప్రస్తుత ఓబీసీ రిజర్వేషన్లు అమలు జరుగుతున్నాయి. 2010లో ప్రతిపక్షంలో ఉన్న బీజేపీ కులగణనకు మద్దతు పలికి తాను అధికారంలోకి వచ్చిన తరువాత జనగణనలో కులగణన చేయలేమని సుప్రీంకోర్టుకు అఫిడవిట్ రూపంలో తేల్చేసింది. కులగణనకు దేశవాప్తంగా 20పార్టీలు మద్దతు ప్రకటించాయి. తెలంగాణ, ఏపీ సహా అనేక రాష్ట్రాలు అసెంబ్లీలో తీర్మానాలు చేశాయి. మెజారిటీ కులాల లెక్కలు బయటకొస్తే బీసీలు రాజ్యాధికారం సాధిస్తారని అగ్రకుల నేతలభయం. కులగణనవల్ల ఓబీసీల సంపూర్ణ అభివృద్ధి ప్రణాళికలు, పథకాలు రూపొందించడం, రిజర్వేషన్లు అమలు చేయడం సాధ్యమవుతుంది. సమస్త బీసీలు కులగణన కావాలని పట్టుబడుతున్నా చేయాల్సిన కేంద్రం ఆ పనిచేయడం లేదు, అడగాల్సిన ప్రధానప్రతిపక్షం అడగడం లేదు. అందువల్ల, చేయాల్సిన వాళ్ళు చేయాలని, అడగాల్సిన వాళ్ళు అడగాలని డిమాండ్ చేస్తూ చలో ఢిల్లీకి పిలుపునిస్తున్నాం. న్యూఢిల్లీ జంతర్ మంతర్ వేదికగా డిసెంబరు 13న బీసీల జంగ్ సైరన్, 14న పార్లమెంటు ముట్టడి, 15న జాతీయస్థాయి అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తున్నాం.

## తోటకు రారండీ



బాలలు బంగారులు
చిలుకలు చిన్నారులూ
తోటకు రారండి
పూలను చూడరండి

జాజులు, విరజాజులు
బంతులు, చేమంతులు
గులాబి, గన్నేరులు
మల్లెలు, సిరి మల్లెలూ

సన్నలు, సంపెంగలు
మందార, మకరందాలు

రంగురంగుల పువ్వులు
రకరకాల పువ్వులు

అమ్మ మెచ్చిన పూలు
చెల్లి నచ్చిన పూలు
అక్క కోరిన పూలు
అందరు మెచ్చిన పూలు!
బాలలు బంగారులు
చిలుకలు చిన్నారులూ
తోటకు రారండి
పూలను చూడరండి!!

..ల

## అందమైన ఆకాశం!

అదిగదిగో ఆకాశం
అల్లదిగో ఆకాశం
అందనంత దూరంలో
అందమైన ఆకాశం

అదిగదిగో ఆకాశం
సూర్యోదయం ఆకాశం
శుభోదయం ఆకాశం
నవోదయం ఆకాశం

అదిగదిగో ఆకాశం
అద్భుతమైన ఆకాశం
మబ్బుల్లో ఆకాశం
మంచుతెరల ఆకాశం

నీలి నీలి ఆకాశం
నిర్మలమైన ఆకాశం
అందమైన ఆకాశం



అద్భుతమైన ఆకాశం
నల్లని మబ్బుల్లో ఆకాశం
కుంభవృష్టి కురిపించే
వర్షపు మేఘాల ఆకాశం
అందమైన ఆకాశం

.

చక్కని చుక్కల ఆకాశం
చల్లని చంద్రుని ఆకాశం
అంతరిక్ష విజ్ఞాన ఆకాశం
వింతల విశేషాల వినీలాకాశం

..ఆ

# లబ్ధిదారులు వన్ టైం సర్దుబాటు అర్హత ఉన్న వారు త్వరితగతిన ఉపయోగించుకోవాలి: రెవెన్యూ డివి జనల్ అధికారి



కొవ్వూరు ,ప్రజాపాలన ప్రతినిధి జగన్న సంపూర్ణ గృహ హక్కు చట్టానికి సంబంధించి లబ్ధిదారులు %ఋ% (వన్ టైం సర్దుబాటు) క్రింద అర్హత ఉన్న వారు త్వరిత గతిన ఉపయో గించు కోవాలని రెవెన్యూ డివి జనల్ అధికారి ఎస్. మల్లిబాబు ఆదివారం ఒక ప్రకటన లో తెలిపా రు. ప్రభుత్వ నిరుపేదల కి ఇంటిపై సర్వహక్కులు కల్పించే దిశగా, వారి పేరునే రిజిస్ట్రేషన్ చేసేందుకు ఒక సువర్ణ అవకాశం కల్పించిందని మల్లిబాబు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు 50 శాతం ప్రభుత్వ సబ్సిడీ తో కూడిన 1981-2021 మధ్య కాలంలో ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ ద్వారా ఇళ్ళు నిర్మించి ఇవ్వడం జరిగిందన్నారు.గ్రామీణ ప్రాంతాల్లోని వారు కేవలం రూ. 10 వేలు లేదా బాకి ఉన్న రుణం ఏది తక్కువ అయితే ఆ మొత్తం చెల్లించేందుకు ఒక సువర్ణ అవకా శం అన్నారు. ఇంటి రుణమాఫీ చెయ్యడమే కాకుండా వారి పేరునే రిజిస్ట్రేషన్ చేసి పత్రాలు ఇవ్వడం జరుగుతుందని అ న్నారు. లబ్ధిదారులు వెంటనే సంబంధించిన మొత్తాన్నీ చెల్లించి, జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకము సద్వినియోగము చేసుకొన వలసినదిగా రెవెన్యూ డివిజినల్ అధికారి, కోరియున్నారు. పేద, నిరుపేద కుటుంబాలకు స్వంత ఇంటిపై, పట్టా రూపం లో ఉన్న భూమిని రిజిస్ట్రేషన్ పత్రాలు పొందేందుకు ఇది ఒక సువర్ణ అవకాశం అని రిజిస్ట్రేషన్ పత్రాలు పొందడం వల్ల భవిష్య త్ లో బ్యాంకుల నుంచి రుణాలు తీసుకునే అవకాశం ఉం టుందని తెలిపారు.

ఈ పథకం ద్వారా లబ్దిపొందిన లబ్ధిదారుల మనోగతం

1996-97 హౌసింగ్ స్కీం కింద రూ. 10 వేలు రుణం తీసుకున్నానని వేమూలురు గ్రామానికి 9వ వార్డు ఎస్. సి ఎరియా కొత్త పేట, కు చెందిన వరచంద్రకాం తం మాట్లాడుతూ 5400/- రూపాయలు ప్రభుత్వానికి కట్టానని అన్నారు. జగనన్న ప్రభుత్వం ఒకేసారి చెల్లింపు చేస్తే సరిపోతుందని తెలపడం తో, వాలంటీర్ మాటలను నిర్ధారణ చేసుకుని,అధికారులు చెప్పిన దాని ప్రకారం మొత్తంరూ. 5400 చెల్లించాల్సి ఉంటుందని తెలిపారన్నారు. వెంటనే అ మొతాన్ని చెల్లించి, తన ఇంటిపై సంపూర్ణ హక్కులను పొందడం ఎంతో ఆనందం గా ఉందని అన్నారు. ముఖ్యమంత్రి వై. ఎస్. జగన్మోహనరెడ్డి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కానీ నా సమస్య ఇప్పటికి పరిష్కా రం అయినదని సంతోషం వ్యక్తం చేశారు...



## ప్రతిభ ఉన్నా చదువుకు పేదరికం అడ్డు రాకూడదు

పొన్నూరు, డిసెంబర్12 (ప్రజా పాలన ప్రతినిధి) ప్రతిభ ఉండి పేదరికం కారణంగా చదువుకు దూరం కాకూడదనే సంకల్పంతో నిరుపేదల చదువుకు తోడ్పాటునందిస్తున్న గాదె కిషోర్ మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారని జక్కా శ్రీనివాసరావు అన్నారు.జక్కా ఫౌండేషన్ ద్వారా గాదె కిషోర్ కసుకర్రు గ్రామానికి చెందిన ఇంటర్ చదువుతున్న నిరుపేద విద్యార్థిని ఆలా మాధవి, అంబటి వెంకటేష్ ల కాలేజీ ఫీజుల నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందించి పలువురికి స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. కిషోర్ చేస్తున్న సహాయం విద్యార్థులకు చక్కని అవకాశమని జక్కా శ్రీనివాస్ అన్నారు.ఆదివారం పొన్నూరు మండల పరిధిలోని కసుకర్రు గ్రామంలో విద్యార్థులకు ఆర్థిక సహాయాన్ని అందించనతరం మాట్లాడుతూ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకుని తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరును తీసుకురావాలన్నారు.

## రాజధాని డెవలపర్స్ వెంచర్ ప్రారంభం



పొన్నూరు ప్రజాపాలన ప్రతినిధి:పొన్నూరు మండల పరిధిలోని గోళ్లమూడి పాడు గ్రామంలో రాజధాని దేవలపర్స్ నూతన వెంచర్ ను పొన్నూరు వైకాపా మైనారిటీ నాయకుడు నాజర్ ప్రారభించారు.ఈ సందర్భంగా రాజధాని డెవలపర్స్ యాజమాన్యం బర్కత్కు, మరియు ఖయ్యూమ్ కు అభినందించారు .నూతన హంగులతో అందరికి అందుబాటులో ప్లాట్లు ఉన్నాయని నిర్వాహకులు తెలిపారు. ప్రజల ఆదరణతో తాము ముందు కెళుతున్నామని పేర్కొన్నారు.ప్రకృతి ఒడిలో గో ళ్లముడిపాడు లో వెంచర్ లో వినియోగదారులకు అన్ని రకాలుగా లాభం ఉంటుందన్నారు.

## తొలి ఎంపీపీ ల సమావేశం విఫలం...



కావలి డిసెంబర్ 12 ప్రజాపాలన ప్రతినిధి :నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం లోనీ రూరల్ మండల లో తొలి ఎంపీపీ పల్లి కొండమ్మ అధ్వర్యంలో సమావేశంలో ఆదివారం నిర్వహించారు కావలి ఎంపీడీవో అమ్మిశెట్టి సుబ్బారావు.. ఈ సమావేశానికి తాసిల్దార్ మాధవరెడ్డి, జడ్పీటీసీ జంపని రాఘవులు మాజీ ఏఎంసీ చైర్మన్ పాల్గొని మండలంలోని పలు అభివృద్ధి మరియు సమస్యలపై చర్చించారు ఈ సమావేశానికి హాజరు కావలసిన మహిళా సర్పంచులు గైర్హాజర్ కానీ భర్తలు ప్రెజెంట్స్ సారు..మండల సమావేశానికి సభ్యులు కానివారు హల్ చల్ చేయడంతో బిత్తరపోయిన అధికారులు.ఈ సమావేశానికి ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న రైతులకు ఏ విధంగా న్యాయం చేస్తారో చెప్పవలసిన అగ్రికల్చర్ అధికారి గైర్హాజరు సమావేశంలో సమస్యలు ఎదుర్కొన్న రెండే రెండు శాఖలు ఒకటి పంచాయతీరాజ్ రెండు,ఐ సి డి సీ ,రోడ్లపై ఏర్పాట్లు లేక మరమ్మతులపై రసాభాస ,ఇక అంగన్వాడీ సెంటర్లు ఏర్పాటు ఇంటిలో ఎట్లా అని ప్రశ్న.నీట మునిగిన తుమ్మలపెంట రోడ్డు ధ్వంసమైన రోడ్లు పంట నష్టంపై కనీసం చర్చకు లేని ప్రజా ప్రతినిధుల తీరు.ఎంతో ఆశతో ఎదురుచూసిన ప్రజలకు నిరాశే మిగిలింది.

## ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న



పొన్నూరు, డిసెంబర్12 (ప్రజా పలన ప్రతినిధి) :ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులే మిన్న అని ఆంధ్ర రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి పేర్కొన్నారు. హెల్పింగ్ హాండ్స్ తొమ్మిదో వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నిడుబ్రోలు శాంతోమ్ కరుణాలయం నందలి అనాధలకు ఆదివారం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని అనాధలకు బట్టలు, భోజన సదుపాయాన్ని అందజేశారు. అనంతరం హెల్పింగ్ హాండ్స్ క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. పాస్టర్ పుట్ల అనీల్ అధ్యక్షతన జరిగిన ఈ ఈ కార్యక్రమంలో కోన రఘుపతి మాట్లాడుతూ శ్యాంతోమ్ కరుణాలయం మరియు హెల్పింగ్ హాండ్స్ చేస్తున్న సేవలు అమోఘం అన్నారు. ఎటువంటి ఆసరా లేని అనాథలను చేరదీసి వారికి సేవలు అందించడం ఎంతో గొప్ప విషయం అన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా పేద బడుగు బలహీన వర్గాల పక్షాన నిలబడి అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. హెల్పింగ్ హాండ్స్ చేస్తున్న సేవలను కు ఆయన తన వంతు సహాయంగా 50 వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమం లో హెల్పింగ్ హాండ్స్ సంస్థ వ్యవస్థాపకులు దొప్పలపూడి రాజు, పొన్నూరు అర్బన్ సిఐ పి శరత్ బాబు, కీర్తి హాస్పిటల్ డాక్టర్ ఎం శివ కుమార్, డాక్టర్ సి కీర్తి, దాసరి నారాయణరావు, షేక్ సైఫుల్లా, బాలకృష్ణ రెడ్డి, అంబటి పూర్ణ, ఏ. భాస్కర్, ఏ. సుధాకర్ పాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

# పీఏలు చక్రం తిప్పేస్తున్నారు...

తిరుపతి, డిసెంబర్ 12, ప్రజాపాలన ప్రతినిధి:దీపం ఉండగానే ఇల్లు సక్కదిద్దుకోవాలి అనే సామెతను.. పీఏ పదవి ఉండగానే.. ఆస్తులు వెనకేసుకోవాలి అన్నట్లు మార్చారట చంద్రగిరి ఎమ్మెల్యే పీఏలు. రెండోసారి ఎమ్మెల్యేగా గెలిచాక.. చెవిరెడ్డి భాస్కర రెడ్డికి బాధ్యతలు కూడా పెరిగాయి. ప్రభుత్వ విప్ గా.. టీటీడీ ఎక్స్ అఫిషియో మెంబర్ గా ఉన్నారు. అలాగే వేరే పదవులు కూడా ఉన్నాయి. దీంతో.. ఆయనపై వర్క్ ప్రెజర్ పెరిగింది. మామూలుగా అయితే.. ప్రజలకి రెస్పాండ్ కావడం.. వారి పనులు చూడడం అనే విషయంలో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చాలా ముందుంటారు. ఇప్పుడు బిజీ కావడంతో ఆరుగురు పీఏలను పెట్టుకుని.. ఆరు మండలాలకు ఇంచార్జ్ లుగా చేసి పనులు చూసుకోమన్నారట.ఇక పార్టీ కేడర్ కి కూడా వాళ్లనే కలవండి అని చెప్పారట. ఇంకేముంది.. లీడర్లు కూడా పీఏలనే కలవాల్సి వచ్చింది. వీరిలో ఓ పీఏ మాత్రం చాలా స్పీడ్ అంట. పనులు చేయించడంతో పాటు.. పైకం తీసుకోవడంలో కూడా సారువారి హ్యాండ్ సూపర్ స్పీడ్ అట. ఎమ్మెల్యే పేరు చెప్పి పనులు చేయించుకోవడం.. కమిషన్ తీసుకోవడం సూపర్ గా నడుస్తోందంట. ఇది చూసిన మిగతా పీఏ లు కూడా దుకాణాలు ఓపెన్ చేసి.. పనికి ఇంత అంటూ రేట్ కట్టేసి.. ఫుల్లుగా వెనకేసుకుంటున్నారట.అంతే ఇక. లీడర్లు కూడా పీఏలనే బాస్ లుగా చూడాల్సిన పరిస్థితి. మామూలుగా లోకల్ లీడర్లు కూడా చాలా బలంగా ఉంటారు. డబ్బులు.. పొలాలు ఆస్తులు ఈ విషయాల్లో మంచి పవర్ ఉంటుంది. కానీ.. వాళ్లు కూడా పీఏలతో కలవక తప్పడం లేదట. ఇంకేముంది చెప్పండి. పీఏలపై లోకల్ లీడర్లు చాలా సీరియస్ గా ఉన్నారట. ఏందిరా నాయనా ఈ పీఏల పెత్తనం అని.. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి దగ్గరికి తీసుకెళ్లినా ఎలాంటి ఉపయోగం లేదట. ఇక పెద్దలకి కూడా చెబుతున్నారట. ఈ పీఏలే ఎమ్మెల్యేల కంటే ఎక్కువ చేస్తున్నారు అని.. కక్కలేక మింగలేక చస్తున్నారట లోకల్ లీడర్లు.

# మళ్లీ జిల్లాల రచ్చ

శ్రీకాకుళం, డిసెంబర్ 12,ప్రజాపాలన ప్రతినిధి :సీఎం జగన్ తీసుకున్న కొత్త జిల్లాల ఏర్పాటు అంశం.. అధికార పార్టీ ప్రజాప్రతినిధులకు కంటిపై కునుకు లేకుండా చేస్తోంది. పార్లమెంటు నియోజకవర్గాల ప్రాతిపదికగా కొత్త జిల్లాలు ఏర్పాటు చేస్తానని జగన్ ప్రకటించారు. దీనికి సంబంధించిన కసరత్తును కూడా ప్రారంభించారు. ఇప్పటికే కమిటీలు వేశారు. కేబినెట్‌లోనూ చర్చించారు. మొత్తంగా ఒక వ్యూహం ప్రకారం కొత్త జిల్లాలను ఏర్పాటు చేస్తున్నారు. ఇంత వరకుబాగానే ఉంది. రాష్ట్రంలో ఇప్పుడున్న 13 జిల్లాలు 25 లేదా అరకును రెండు చేస్తే.. 26 జిల్లాలు ఏర్పడతాయి.అయితే.. ఇక్కడే అసలు సిసలు సమస్య అధికార పార్టీ నేతలను ఇరుకున పెడుతోంది. ఇప్పటికే ప్రస్తుతం ఉన్న చాలా జిల్లాల్లో మా ప్రాంతాన్ని జిల్లా చేయాలంటే.. మా ప్రాంతాన్ని జిల్లా చేయాలంటూ.. ఉద్యమాలు వస్తున్నాయి. కొన్ని చోట్ల తమ ప్రాంతాలు / నియోజకవర్గాలకు కొత్త జిల్లాల్లో కలపవద్దని అసహనం వ్యక్తం చేస్తున్నారు. అదే సమయంలో జిల్లా కేంద్రాల ఏర్పాటు కూడా తలనొప్పిగా మారింది. దీంతో స్థానిక ప్రజాప్రతినిధులు ఎవరికీ ఏమీ చెప్పలేక.. తాము ఏమీ చేయలేక ఇబ్బంది పడుతున్నారు. ఇది చివరికి తమ ఓటు బ్యాంకుపై ప్రభావం చూపుతుందేమో.. అని తర్జన భర్జన పడుతున్నారు. ఇలాంటి సమస్యే ఇప్పుడు శ్రీకాకుళంలోనూ వచ్చింది.వాస్తవానికి శ్రీకాకుళం జిల్లాను విభజించి రెండు జిల్లాలు చేయొద్దని.. వైసీపీ నాయకులే కోరుతున్నారు. దీనివల్ల ఇప్పటికే వెనుకబడిన జిల్లా కాస్తా.. మరింత వెనుకబడుతుందని వారు అంటున్నారు. మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు దీనిపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. పలు సందర్భాల్లో బహిరంగంగానే ప్రభుత్వాన్ని పరోక్షంగా విమర్శించారు. ఇక గుంటూరు, నెల్లూరు, మదనపల్లి లాంటి చోట్ల కూడా సొంత పార్టీ నేతల నుంచి ఇదే తరహా అ భ్యంతరాలు జోరందుకున్నాయి. చివరకు జగన్ వార్నింగ్ ఇస్తే గాని వీరు వెనక్కు తగ్గలేదు.ఇదిలా వుంటే శ్రీకాకుళం జిల్లాలోని ఎస్టీ నియోజకవర్గం పాలకొండలో మరో సరికొత్త డిమాండ్ ఊపందుకుంది. పాలకొండ అసెంబ్లీ నియోజకవర్గాన్ని ప్రత్యేక జిల్లాగా ప్రకటించాలంటూ.. ఇక్కడి ప్రజలు ఉద్యమిస్తున్నారు. తమను అరకు లేదా పార్వతీపురం జిల్లాల్లో కలిపితే సహించమని.. పాలకొండను ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేయాలని పెద్ద ఎత్తున ఉద్యమిస్తుండడంతో ఎమ్మెల్యే కళావతి ఇరుకున పడుతున్నారు. ఈ ఉద్యమంలో గిరిజనులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారు. వీళ్లకు టీడీపీ బలంగా సపోర్ట్ చేస్తోంది.ఇప్పటికే రెండుసార్లు వరుసగా గెలిచిన కళావతికి గిరిజనుల్లో మంచి పట్టుంది. ఎస్టీ వర్గంలో వైసీపీ ఆమె మంచి లీడర్‌గా ఎదిగే ఛాన్స్ ఉంది. ఈ క్రమంలోనే తాజా డిమాండ్‌తో ఆమె తన ఓటు బ్యాంకు ఎక్కడ చెల్లాచెదరవుతుందో ? అన్న ఆందోళనతో ఉన్నారు. ఎందుకంటే.. ఈ డిమాండ్ ఎలాగూ నెరవేరదు. పైగా ఎవరూ పట్టించుకునే పరిస్థితి కూడా లేదు. దీంతో ఆమె ఈ విషయాన్ని తాజాగా జగన్‌కు వివరించాలని చూస్తున్నారు.



## మాదిగలు ఉన్నత విద్యను అభ్యసించి ఉద్యోగ అవకాశలను సాధించాలి - స్మాల్ స్కేల్ ఇండస్ట్రియల్ రాష్ట్ర డైరెక్టర్ అప్పికట్ల పటేల్

గుడివాడ ప్రజాపాలన ప్రతినిధి: దేవదేవుడైన ఏసుక్రీస్తు చూపించిన శాంతి మార్గంలో ప్రతి ఒక్కరు పయనించి, ఉన్నత విద్యతో ఉద్యోగ ఆవకశాలను సాధించాలని స్మాల్ స్కేల్ ఇండస్ట్రియల్ రాష్ట్ర డైరెక్టర్ అప్పికట్ల పటేలఅన్నారు. శనివారం రాత్రి స్థానిక ఎన్‌జీవో హూమ్‌లో ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల సుధాకర్ ఆధ్వర్యంలో జరిగిన మాదిగ ఉద్యోగుల, బంధువుల ఆత్మీయ 12వ ఐక్య క్రిస్మస్ ఉత్సవ మిలాప్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత క్రిస్మస్ కేకును సభాధ్యక్షులు వెంపటి సైమన్, సభా పరిచార వాఖ్యత చాట్ల అజయ్, స్మాల్ స్కేల్ ఇండస్ట్రియల్ డైరెక్టర్ అప్పికట్ల పటేల్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అయన మాట్లాడుతూ ప్రపంచ స్థాయిలో అత్యధిక జనాభా కొలిచేది ప్రభువైన ఏసుక్రీస్తునేనని అటువంటి మహోన్నత వ్యక్తి యొక్క జన్మదినాన్ని మాదిగ సోదరులందరూ కలిసి ఐక్యంగా జరుపుకోవడం అభినందనీయమన్నారు. ఉత్సవ మిలాఫ్ నిర్వకులు ఇటీవల ఎన్నికలో విజయం సాధించిన ప్రజా ప్రతినిధులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాట్లా సాయివరప్రసాద్, సిరిపురపు గ్రిటన్, కొల్లూరి అనూష, మంటాడ చలమయ్య, చిలక అంజనేయులు, అత్తాటి సాల్మన్, ఎమ్మార్పీఎస్ నాయకులు, మాదిగ ఉద్యోగులు మరియు సంఘీయులు పాల్గొన్నారు.

## నిడమానూరులో వల్లబనేని వంశీ పర్యటన



గన్నవరం ప్రజాపాలన ప్రతినిధి డిసెంబర్ 12: విజయవాడ రూరల్ నిడమానూరు గ్రామ పంచాయతీ రామానగర్ కాలనీలో గ్రామ సర్పంచ్ శీలం. రంగారావు,గ్రామ పార్టీ కన్వీనర్ పరిమి.వంశీ పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలతో కాసేపు ముచ్చటించి వారి సమస్యలు అడిగి తెలుసుకొని వెంటనే ఆ సమస్యలు పరిష్కారం చేస్తాము అని హామీ ఇచ్చారు.అందులో భాగంగా రామానగర్ కాలనీ లో 2వార్డు లో ప్రజలు నడవటానికి కూడా వీలు లేని కచ్చా రోడ్డుని గ్రావెల్ రోడ్డు గా మార్చటం జరిగింది.ప్రజలకు కావలస త్రాగు నీరు, కరెంటు, రోడ్డు,పారిశుధ్య%శీ% లాంటి మౌళిక వసతులపై ఆరా తీశారు.రామానగర్ కాలనీలో ఉన్న అన్ని కచ్చా రోడ్డులు గ్రావెల్ తో నింపి వాటిని సిమెంట్ రోడ్డు గా మార్చే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అంతేగాక డ్రైనేజ్ నిర్మాణ పనులు తదితర అంశాలపై ప్రజలను అడిగి తెలుసుకుని పరిశీలించారు.ఈ కార్యక్రమం లో వార్డ్ సభ్యులు అప్పారావు, ఎన్ కె మీరావలి,రాజేశ్వరి,రామారావు,ఎంపిటిసి మణికంత గ్రామపెద్దలు పంచాయితీ సిబ్బంది సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీగోవిందమాల భక్తసమాజం ఆధ్వర్యంలో పేదలకు అన్నవితరణ



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి :పేదలకు పరోపకారం చేసే అన్నదాతల సేవలు చిరస్మరణీయమని, దాతల సహకారంతో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని శ్రీగోవిందమాల భక్తసమాజం గోవిందగురు స్వామి ఏనుగుల వెంకట గాంధీబాబు తెలిపారు. ఈ మేరకు ఆదివారం వాంబే కాలనీ మాతృదేవో సంస్థ వృద్ధులకు కమిటీ సభ్యులు పుప్పాల అప్పారావు చేతుల మీదుగా పేదలకు అన్నవితరణ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ వెంటేశ్వరస్వామి వారి ఆశీస్సులతో, దాతల సహకారంతో గత కొన్ని నెలలుగా 100మందికి పైగా పేదలకు, బాలలకు, వృద్ధులకు అన్నవితరణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. దాతలు కుర్ర రాజేంద్రప్రసాద్, కావూరి రామశాస్త్రి ల సహకారంతో అన్నవితరణ కార్యక్రమాన్ని నిర్వహించామని, పేదలకు పరోపకారం చేసే దాతలు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో వర్థిలాలని ఆకాక్షించారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సమ్యయంతిక, దత్తి జ్యోతి, దేవి వెంకటనాగ శ్రీ, లక్ష్మీ సుజాత, లాస్య శ్రీ, అయ్యాల సతీష్, ఏనుగుల వెంకట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ పాలనలో పత్రికా రంగం, మీడియాకు గడ్డు పరిస్థితులు: ఎమ్మెల్యే అనగాని

అమరావతి: జర్నలిస్టుల సమస్యలపై సీఎం జగన్‌కు టీడీపీ ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ లేఖ రాశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలనలో పత్రికా రంగం, మీడియాకు గడ్డు పరిస్థితులు నెలకొన్నాయన్నారు. రెండున్నరేళ్లుగా జర్నలిస్టుల సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదన్నారు. ప్రజా పక్షాన వార్తలు రాసే పత్రికలు, పాత్రికేయులపై ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని విమర్శించారు. కోవిడ్ సమయంలో జర్నలిస్టులు ప్రాణాలకు తెగించి విధులు నిర్వర్తించారని, విధినిర్వహణలో మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలకు ఇంతవరకు రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందలేదన్నారు. జర్నలిస్టులపై దాడులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోలేదని, జర్నలిస్టులకు ఆరోగ్యబీమా పథకం అమలు కావడం లేదన్నారు. జర్నలిస్టులకు టీడీపీ హయాంలో మంజూరు చేసిన ఇళ్ల స్థలాలను రద్దు చేశారని, కక్షసాధింపు చర్యలను పక్కనపెట్టి జర్నలిస్టులను ప్రభుత్వం ఆదుకోవాలని ఎమ్మెల్యే అనగాని ఆ లేఖలో డిమాండ్ చేశారు.

## బ్లాక్ బాక్స్ లో డేటాను..

# ఎలా నిక్షిప్తం చేసుకుంటుంది?

ముంబై, డిసెంబర్ 12, :విమాన, చాపర్ ప్రమాదాలు జరగగానే బ్లాక్ బాక్స్ తెరపైకి వస్తుంది. విమాన ప్రమాదాలు జరిగిన తర్వాత విచారణ సమయంలో కీలక పాత్ర పోషించేది బ్లాక్ బాక్స్. ఇప్పటికే బ్లాక్ బాక్స్ అనేది ఎన్నో విమాన ప్రమాదాలకు సంబంధించి స్పష్టమైన వివరాలను బయటపెట్టాయి. దర్యాప్తు బృందానికి తమ పని తేలికవడంలో ఈ బ్లాక్ బాక్స్ ఎంతగానో ఉపయోగపడుతుంది. తమిళనాడులో జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో సీడీఎస్ జనరల్ బిపిన్ రావత్ సహా 13 మంది చనిపోయారు. ఈ ప్రమాదంపై వాయుసేన దర్యాప్తు జరుగుతోంది. ఈ విచారణలో బ్లాక్స్ బాక్సే కీలకం కానుంది. హెలికాప్టర్ ప్రమాదస్థలిని పరిశీలించిన వాయుసేన అధికారులు బ్లాక్‌బాక్స్‌ని స్వాధీనం చేసుకున్నారు. హెలికాప్టర్ కూలిన ప్రదేశానికి 30 అడుగుల దూరంలో దీన్ని గుర్తించారు. బ్లాక్ బాక్స్ లో నమోదైన సంభాషణలను డీకోడ్ చేస్తూ ప్రమాదానికి కారణాలు తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. బ్లాక్‌బాక్స్‌ను ప్రత్యేకమైన పదార్థంతో ప్రతికూల




వాతావరణంలో కూడా దృఢంగా ఉండేలా డిజైన్ చేస్తారు. అధిక ఉష్ణోగ్రతలను తట్టుకునేలా నీటిలో మునిగినా ఎలాంటి డేటా ధ్వంసం కాకుండా ఉండేలా అన్ని జాగ్రత్త చర్యలతో దీన్ని తయారు చేస్తారు. విమానం టేకాఫ్ తీసుకున్న తర్వాత కాక్‌పిట్‌లో చోటుచేసుకున్న ప్రతి సంభాషణతో పాటు విమాన పారామీటర్స్ కూడా ఎప్పటికప్పుడు ఇందులో రికార్డు అవుతుంటాయి. ఒకవేళ రేడార్ సిగ్నల్స్ అందకున్నప్పటికీ బ్లాక్ బాక్స్ మాత్రం పనిచేస్తుంది. ఒకవేళ విమాన ప్రమాదం జరిగితే అధికారులు ముందుగా బ్లాక్ బాక్స్ కోసం ప్రయత్నిస్తారు. దీని ఆధారంగానే ప్రమాదంపై దర్యాప్తు చేస్తారు. విమానంలో ఎంతో మంది ప్రాణాలు ఉంటాయి. కాబట్టి బ్లాక్ బాక్స్ తప్పనిసరిగా ప్రతి విమానంలోను ఉండాలనేది విమానాయాన రంగంలో ఒక చట్టంగా రూపొందించారు. బ్లాక్ బాక్స్ అంటే నల్లగా కాకుండా ముదురు నారింజ రంగులో ఉంటుంది. ఎందుకంటే ప్రమాదం జరిగినప్పుడు ఈ బాక్స్‌ను సులభంగా గుర్తించడానికి ఈ రంగు పూస్తారు. బ్లాక్ బాక్స్ అనేది ఆరెంజ్ కలర్‌లోనే ఎందుకుంటుందో అనేదాని వెనక కూడా ఒక కారణం ఉంది. సాధారణంగా ప్రమాదసమయాల్లో ఒకవేళ మంటలు చెలరేగితే అన్నీ తగలబడిపోయే అవకాశం ఉంది. ఆ సమయంలో నారింజ రంగులో ఉన్న ఈ బ్లాక్ బాక్స్‌ను గుర్తుపట్టేలా సులభంగా ఉంటుంది. అందుకే బ్లాక్ బాక్స్‌కు ఆరెంజ్ కలర్ ఉంటుంది. బ్లాక్ బాక్స్ విమానం వెనక భాగంలో అమర్చి ఉంటుంది. ఇక్కడే ఎందుకు అమరుస్తారంటే ఇది చాలా సురక్షితమైన చోటని నిపుణులు చెబుతున్నారు. విమానం ఒకవేళ క్రాష్ అయినప్పటికీ వెనక భాగం పెద్దగా ధ్వసం కాదు కాబట్టి ఇక్కడే బ్లాక్ బాక్స్‌ను అమరుస్తారు. అదే కాక్ పిట్ అయితే ఎక్కువగా ధ్వంసమయ్యే ఛాన్సెస్ ఉంటాయి. బ్లాక్ బాక్సులో రెండు కాంపొనెంట్స్ ఉంటాయి. ఒకటి ఫ్లయిట్ డేటా రికార్డర్ రెండోది కాక్ పిట్ వాయిస్ రికార్డర్ విమానంకు సంబంధించి పూర్తి సమాచారాన్ని నిక్షిప్తం చేసి ఉంచుతుంది. అంటే ట్రాజెక్టరీ, ఎంత ఎత్తులో ప్రయాణిస్తోంది. వేగం, ఇంధనం ఎంత ఉంది, ఇంజిన్ థ్రస్ట్ లాంటి ముఖ్య పారామీటర్ల సమాచారం స్టోర్ చేస్తుంది ఎఫ్‌డీఆర్.


అంతేకాదు విమానం ప్రతి కదలికను రికార్డు చేస్తుంది. అంతేకాదు ల్యాండింగ్ గేర్ ఎప్పుడు వేశారు.. ల్యాండింగ్ గేర్ వేయడంలో జాప్యం జరిగిందా, లేదా పాక్షికంగా ధ్వంసమైందాలాంటి అంశాలను కూడా ఎఫ్‌డీఆర్ రికార్డు చేస్తుంది. ఇక కాక్ పిట్ వాయిస్ రికార్డర్ కాక్‌పిట్‌లో జరిగే ప్రతి సంభాషణను రికార్డు చేస్తుంది. పైలట్ల సంభాషణ నుంచి ఏటీసీతో పైలట్ల సంభాషణ వరకు ప్రతిదీ రికార్డు అవుతుంది. ప్రమాదంకు ముందు అరగంట ఏం జరిగిందనేదే కీలకం ఇక పైలట్ ఎక్కడైనా సమస్య ఎదుర్కొన్నారా.. లేక విజిబులిటీ, లేదా వాతావరణ ఇబ్బందులను ఏటీసీకి తెలిపారా..? ప్రమాదం ముందు కాక్‌పిట్‌లో ఏంజరిగింది? వంటి కీలక విషయాలను సీవీఆర్ బయటపెడుతుంది. సీవీఆర్ అందించే నివేదిక ఆధారంగానే ఇది సాంకేతిక సమస్యతో విమాన ప్రమాదం జరిగిందా లేక మానవతప్పిదంతో ప్రమాదం జరిగిందా అనే విషయాన్ని దర్యాప్తు అధికారులు ధృవీకరిస్తారు. ఇవన్నీ ఒక మెటల్ బ్లాక్‌లోని మెమొరీ బోర్డుపై స్టోర్ అయి ఉంటాయి. ప్రమాదం జరిగిన తర్వాత దీన్ని వెలికి తీసి డీకోడ్ చేస్తారు. ప్రమాద సమయానికి రెండు గంటల ముందు డాటా మాత్రమే ఇందులో ఉంటుంది. అందువలన ప్రమాదానికి ముందు ఏం జరిగిందో సులభంగా టేపుల నుంచి సేకరించిన సమాచారం ద్వారా ప్రమాదానికి గల కారణాలను విశ్లేషిస్తారు. అయితే క్షణాల్లో, నిమిషాల్లో జరిగే ప్రమాదాలు బ్లాక్ బాక్స్ లో నిక్షిప్తం కావడం కష్టమని నిపుణులు చెబుతున్నారు.

## మళ్లీ అగ్రరాజ్యానికి ఒమిక్రాన్ టెన్షన్




న్యూయార్క్, డిసెంబర్ 12, :ప్రపంచ దేశాలను గడగడలాడించిన కరోనా మహమ్మారి కొత్తగా రూపాంతరాలు చెంది ప్రజలపై విరుచుకుపడుతోంది. కరోనా ముందు ఎంతో అత్యాధునిక టెక్నాలజీ ఉన్న అమెరికా సైతం మోకరిల్లిక తప్పలేదు. అంటే అర్థం చేసుకోవచ్చు దీని ప్రభావం ఏ రేంజ్‌లో ఉందని. అయితే భారత్ కూడా కరోనా రక్కసి చేతుల్లో చిక్కుకొని ఎంతో విలవిలలాడింది. కరోనా ఫస్ట్ వేవ్ కంటే కరోనా డెల్టా వేరియంట్ సృష్టించిన సెకండ్ వేవ్‌తో ఎంతో మంది జీవితాలు అతలాకుతలమయ్యాయి. డెల్టా వేరియంట్ నుంచి ఇప్పుడిప్పుడే భారత్ బయటపడుతున్న తరుణంలో దక్షిణాఫ్రికాలో వెలుగు చూసిన కొత్త వేరియంట్ ఒమిక్రాన్ ఇప్పుడు మరో సమస్యగా తయారైంది.డెల్టా వేరియంట్ కంటే 6 రెట్లు వేగంగా వ్యాప్తి చెందుతున్న ఈ ఒమిక్రాన్ వేరియంట్, ఇప్పటికే పలు దేశాలకు వ్యాప్తి చెందడంతో ఆయా దేశాలు విమాన ప్రయాణాలపై ఆంక్షలు విధించాయి. ఒమిక్రాన్ విజృంభన నేపథ్యంలో భారత ప్రభుత్వం కూడా విదేశాల నుంచి వచ్చిన వారిపై ప్రత్యేక దృష్టి సారించి కరోనా పరీక్షలు నిర్వహిస్తోంది. ఈ క్రమంలో మొదటగా కర్ణాటకలో రెండు ఒమిక్రాన్ కేసులు వెలుగు చూశాయి. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా 23 ఒమిక్రాన్ కేసులు నమోదయ్యాయి. భారత్ ఇలా రోజు రోజు పెరుగుతున్న ఒమిక్రాన్ కేసుల సంఖ్యను చూసి ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. అయితే ఒమిక్రాన్‌ను ఎదుర్కునేందుకు సిద్ధంగా ఉన్నామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెబుతున్నాయి.గతంలో డెల్టా వేరియంట్ వ్యాప్తి చెందినప్పుడు కరోనా నిర్ధారణకై నిర్వహించే ర్యాపిడ్ టెస్టులు, ఆర్‌పీసీఆర్ టెస్టుల్లో పాజిటివ్ ను నెగెటివ్‌గా, నెగెటివ్‌ను పాజిటివ్‌గా ఫలితాలు వచ్చిన సందర్భాలు ఉన్నాయి. ఇప్పుడు వ్యాప్తి చెందుతున్న ఒమిక్రాన్ వేరియంట్ డెల్టా వేరియంట్ కంటే ఎక్కువ శక్తివంతంగా ఉన్న క్రమంలో ఇలా అరకొరగా టెస్టులు చేసి ఒమిక్రాన్ వ్యాప్తికి కారణం అవుతారనే భయం కూడా ప్రజల్లో లేకపోలేదు. కాన్పూర్‌కు చెందిన ఐఐటీ ప్రొఫెసర్ భారత్‌లో థర్డ్‌వేవ్ తప్పదు అంటూ వ్యాఖ్యలు చేశారు. మరి ఇలాంటి నేపథ్యంలో థర్డ్‌వేవ్ వస్తే భారత్ ఎదుర్కునేందుకు సిద్ధంగా ఉందా..? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

# కీలకంగా మారనున్న తృణమూల్



కాంగ్రెస్ పార్టీలో చీలికలు కొత్త కాదు. నిజానికి కాంగ్రెస్ పార్టీ ఎన్నిసార్లు చీలిపోయిందో, ఆ అమ్మ కడుపులోంచి ఎన్ని పిల్ల కాంగ్రెస్'లు పుట్టుకొచ్చాయో,అందులో ఎన్ని బతికి బట్టకట్టాయో, ఎన్ని మళ్ళీ మాతృ సంస్థలో విలీనం అయ్యాయో.. అదంతా పాత చరిత్ర. నిజానికి ప్రస్తుతం భారత జాతీయ కాంగ్రెస్ పార్టీగా చెలామణి అవుతున్న, సోనియా గాంధీ సారధ్యంలోని కాంగ్రెస్ పార్టీ కూడా, 1969లో మాతృ సంస్థ నుంచి, బహిష్కరణకు గురైన, అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ పెట్టిన పిల్ల కాంగ్రెస్ పార్టీనే. సరే, ఆతర్వాత న్యాయ,రాజకీయ పోరాటంలో విజయం సాధించి ఇందిరా గాంధీ, విజయేందిర నిలిచారు. భారత్ జాతీయ కాంగ్రెస్ పార్టీని సొంతం చేసుకున్నారు. అది వేరే విషయం.అయితే, గతంలో ఎప్పుడూ కూడా, తల్లి పేగు తెంచుకుని బయటకు వెళ్లి పోయిన పిల్ల కాంగ్రెస్ వచ్చి, 'నాదే నిజమైన కాంగ్రెస్, మీరు బయటకు దయ చేయండి' అని, తల్లి కాంగ్రెస్ పార్టీని రాజకీయ యవనిక నుంచి బయటకు పొమ్మని అనలేదు. కానీ, ఇప్పుడు తృణమూల్ కాంగ్రెస్ అధినాయకురాలు, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, మాత్రం కాంగ్రెస్ పార్టీని 'యుద్ధంలో అలసి పోయిన కురువృద్ధ పార్టీ'గా అభివర్ణించారు.అర్ధశతాబ్దికి పైగా, దేశాన్ని పాలించిన పార్టీని గుడ్డొచ్చి పిల్లను ఎక్కిరించినట్లు దేశంలో ప్రధాన ప్రతిపక్షంగా తన పాత్రను నిర్వర్తించడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందని, తృణమూల్ కాంగ్రెస్ ఎక్కిరిస్తోంది. అంతే కాదు, తామే 'నిజమైన కాంగ్రెస్' అని తృణమూల్ అధికార పత్రికలో ప్రకటించుకుంది. సొంత రాతలుర్సుకుంది. నిజమే రాహుల్ గాంధీ పుణ్యాన కాంగ్రెస్ పార్టీ బలహీన పడింది. అది నిజం. కాంగ్రెస్ పార్టీ చరిత్రలో ఏనాడు లేని విధంగా వరసగా రెండు సార్లు ఎన్నికల్లో ఓడిపోవడమే కాకుండా, రెండు సార్లు రెండంకెల స్థానాలకే పరిమితం అయింది. అయినా, ఈనాటికి కూడా, దేశంలో కాంగ్రెస్ పార్టీకి 20 శాతం వరకు ఓటు షేర్ ఉంది. బీజేపీ తర్వాత ఎక్కువ రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న పార్టీ, బీజేపీ పాలిత రాష్ట్రాలతో పాటుగా, ప్రాంతీయ పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలలోనూ ఎక్కువ రాష్ట్రలలో ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్న పార్టీ కూడా కాంగ్రెస్ పార్టీనే. అయినా, తృణమూల్ కాంగ్రెస్, విపక్షాలకు నాయకత్వం వహించే అంశంపై దేశంలో జరుగుతున్న చర్చలో, కాంగ్రెస్ పాత్రను చిన్నగా చేసి చూపేందుకు, చులకన చేసేందుకు ప్రయత్నిస్తోంది. బాహాటంగానే విమర్శిస్తోంది. వరసగా మూడవ సారి అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన ఉత్సాహంలోనో, లేక ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత కిశోర్ వ్యూహంలో భాగంగానో, కొత్త విచ్చేడు పొద్దెరగడు అన్నట్లుగా బీజేపీ పోరాడే శక్తి తమకు మాత్రమే ఉందని తృణమూల్ సొంత పత్రిక సొంత విశ్లేషణ చేసింది. ఈ మేరకు పార్టీ అధికార పత్రిక 'జాగో బంగ్లా'లో ప్రచురించిన వ్యాసంలో .'విపక్షాలను ముందుకు తీసుకెళ్లే అంశంలో ప్రధాన ప్రతిపక్షంగా కాంగ్రెస్ పాత్ర అసమర్థంగా ఉంది' అని మమత పార్టీ రచయితలు పేర్కొన్నారు. ."కేంద్రంలో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న కాంగ్రెస్.. బీజేపీ జోరును ఆపగలగాలి. కానీ.. అంతర్గత కుమ్ములాటలు, కక్షలతో ఆ పార్టీ నలిగిపోతోంది. అయితే కాలం ఎవరి కోసం ఎదురు చూడదు. బీజేపీని ఎదుర్కొనేందుకు మరొకరు ముందుకు రావాలి. టీఎంసీ ఆ బాధ్యతను నిర్వర్తిస్తుంది. ఇదే నిజమైన కాంగ్రెస్" అంటూ జాగో బంగ్లా సంపాదకీయ కథనంలో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీకి వ్యతిరేకంగా ప్రతిపక్షాలు సాగిస్తున్నపోరాటంలో రాహుల్ గాంధీ కంటే, మమతా బెనర్జీయే కీలకంగా మారారని కూడా 'జాగో బంగ్లా' పేర్కొంది అంతేగాక విపక్షంగా తాము అన్ని పార్టీలను కలుపుని వెళ్లాలని టీఎంసీ కోరుకుంటోందని వెల్లడించింది. ఫలితంగా కాంగ్రెస్-టీఎంసీ మధ్య సంబంధాలు మరింత దెబ్బతిన్నాయి.మేఘాలయల సహా పలు రాష్ట్రాలలో కాంగ్రెస్ నాయకులను తమ వీపుకు తిప్పుకుంటోంది. మేఘాలయలో మాజీ ముఖ్యమంత్రి ముకుల్ సంగ్మా నేతృత్వంలోని 17 మంది ఎమ్మెల్యేలలో 12 మంది ఇటీవల టీఎంసీలో చేరారు. పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో ప్రభుత్వాన్ని నిలదీసేందుకు కాంగ్రెస్‌తో కలసి పనిచేసేందుకు టీఎంసీ ఆసక్తి చూపించలేదు.ఆసక్తి చూపించక పోవడమే కాదు, కాంగ్రెస్ పార్టీని, ఓ అనామక, అర్భక పార్టీ అనే ముద్ర వేసేందుకు ప్రయత్నిస్తోంది. మరో వంక కాంగ్రెస్ పార్టీకి సీనియర్ నేతలు చాలా వరకు దూరం కావడంతో, తృణమూల్ దూకుడుకు కళ్లెం వేసే నాయకులు కరువయ్యారని, కాంగ్రెస్ అభిమానులు ఆవేదన చెందుతున్నారు.

# చివరి లక్ష్యాన్ని సాధించలేకపోయిన రావత్




న్యూఢిల్లీ, డిసెంబర్ 12, :మిలటరీ హెలికాప్టర్ ప్రమాదంలో మరణించిన చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) బిపిన్ రావత్ రక్షణ రంగంలో అతి పెద్ద సంస్కర్తగా పేరు గడించారు. భారత రక్షణ రంగంలో ఆయన త్రివిధ దళాల మధ్య సయోధ్య సాధించడం.. రక్షణ రంగాన్ని ఆధునికీకరించే గురుతర బాధ్యత కూడా బిపిన్ రావత్ తీసుకున్నారు. హెలికాప్టర్ ప్రమాదంలో మరణించే దాకా ఆయన భారత రక్షణ రంగాన్ని బలోపేతం చేయడంపైనే తీవ్రంగా కృషిచేశారు. దేశంలోని మూడు దళాలకు ఉన్న 17 కమాండ్లను ఒకే తాటిపైకి తెచ్చి ఇంటిగ్రేటెడ్ కమాండ్లుగా చేసే కృషిలో బిపిన్ రావత్ నిమగ్నమై ఉన్నారు.ఇప్పటి వరకు ఆయా దళాలు దేనికదే అధికారాలు, హోదా అనుభవిస్తున్నాయి. ఆయా ప్రాంతాల్లో కీలకంగా వ్యవహరించే ఒక బలగం కమాండ్ లో మిగతా కమాండ్లను ఉంచే ప్రయత్నం చేస్తున్నారు బిపిన్ రావత్. దళాలను ఆధునికీకరించడం, హేతుబద్ధీకరణతో పాటు వనరులను, ఆయుధ సంపత్తిని గరిష్ట వినియోగానికి అనుకూలంగా మలిచే బాధ్యత బిపిన్ రావత్ తీసుకున్నారు. థియేటర్ కమాండ్స్ విషయంలో త్రివిధ దళాల్లో ప్రధానంగా వైమానిక దళంలో తీవ్ర అయిష్టత ఉందంటారు. అయినప్పటికీ.. ఇది ప్రధాని మోదీ అప్పగించిన బాధ్యత.. మీ అభ్యంతరాలను 2022 జూన్ లోగా చెప్పండి అంటూ తన ముసాయిదా నివేదికను త్రివిధ దళాధిపతులకు బిపిన్ ఇచ్చారట. వచ్చే సంవత్సరం ఆగస్టు నాటికి దీన్ని ఒక కొలిక్కి తేవాలన్న దృఢ సంకల్పంతో బిపిన్ రావత్ కృషిచేస్తున్నారు. ఇప్పుడు ఆకస్మికంగా హెలికాప్టర్ ప్రమాదంలో మరణించడంతో ఆయన తన సంకల్పాన్ని నెరవేర్చుకోకుండా అనంత లోకాలకు వెళ్లిపోవడం దురదృష్టం.నిజానికి భారత తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ కాలం నుంచే సీడీఎస్ ఏర్పాటు చేయాలనే ఆలోచన ఉంది. అయితే? త్రివిధ దళాల మధ్య విభేదాలకు దారితీస్తుందేమో అనే భయంతో గత ప్రభుత్వాలు ఆ ఆలోచనను ఆచరణలో పెట్టేందుకు సాహసం చేయలేదు. కాగా.. ప్రధాని మోదీ ప్రభుత్వం సీడీఎస్ ఏర్పాటుపై సానుకూల నిర్ణయం తీసుకోవడం వెనుక బిపిన్ రావత్ పై ఉన్న నమ్మకం కూడా ఓ కారణం అంటారు.బిపిన్ రావత్ ఉన్నది ఉన్నట్లు ముక్కుసూటిగా మాట్లాడే వ్యక్తి. మనసులో మాను కఠినంగా వెల్లడించడం వల్ల పలుమార్లు బిపిన్ రావత్ విమర్శలకు కూడా గురయ్యారు. సైన్యాధిపతిగా ఉన్నప్పుడే బిపిన్ రావత్ పాలకపక్షం మనసెరిగి మాట్లాడుతున్నారనే విమర్శలు వచ్చాయి. ఎన్నార్సీ, సీఏఏలకు వ్యతిరేకంగా జరుగుతున్న నిరసనలను రావత్ తప్పుపట్టారు. తర్వాత కశ్మీర్ లో రుళ్లు రువ్వే పిల్లలపై చేసిన ఘాటు వ్యాఖ్యలు కూడా వివాదానికి కారణం అయ్యాయి. సైనికుడి నుంచి మంత్రిత్వ శాఖలోని ఉన్నతాధికారి వరకూ బిపిన్ రావత్ సఖ్యతగా ఉండి, వారిని ఉత్సాహపరిచేవారు.భారత త్రివిధ దళాలను మరింత బలోపేతం చేసి వాటిని మరింత ఆధునికీకరించి, వాటి మధ్య సమన్వయం సాధించే లక్ష్యంతో ఓ సరికొత్త వ్యవస్థ బిపిన్ రావత్ నాయకత్వంలో రూపొందుతోంది. ఇంతలోనే ఇంత ఘోరం జరిగిపోవడం విషాదకరం.

## కర్ణాటకలో క్రైస్తవ మతపుస్తకాలను తగలబెట్టేసిన రైట్ వింగ్ కార్యకర్తలు

బెంగళూరు: బలవంతపు మతమార్పిడులకు ప్రయత్నిస్తున్నారని క్రైస్తవ మత పుస్తకాలను తగలబెట్టిన ఘటన కర్ణాటకలోని కోలార్‌లో జరిగింది. క్రైస్తవ మత ప్రచార కార్యక్రమంలో భాగంగా కొందరు మత ప్రచారకులు ఇంటింటికి వెళ్లి తిరుగుతూ మత పుస్తకాలను పంపిణీ చేశారు. విషయం తెలిసిన హిందుత్వ కార్యకర్తలు వారిని అడ్డుకున్నారు. వారి నుంచి పుస్తకాలు లాక్కుని తగలబెట్టేశారు. దీంతో కొంత ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పుస్తకాలను తగలబెట్టడం నిజమేనని, అయితే, ఈ సందర్భంగా తాము ఎలాంటి హింసాత్మక ఘటనలకు పాల్పడలేదని, ఎవరినీ ఇబ్బంది పెట్టలేదని రైట్ వింగ్ కార్యకర్తలు తెలిపారు. వారు పుస్తకాలను పంచుతూ, మత మార్పిడులకు ప్రయత్నిస్తుండడం వల్లే ఇలా చేయాల్సి వచ్చిందని వివరించారు. అయితే ఈ ఘటనలో ఎవరినీ అరెస్ట్ చేయలేదని పోలీసులు తెలిపారు. సమస్యను ఇరు వర్గాలు సామరస్యపూర్వకంగా పరిష్కరించుకున్నట్టు తెలిపారు. మత సామరస్యానికి ఆటంకం కలిగించేలా వ్యవహరించవద్దని, మత పుస్తకాలు పంపిణీ చేయవద్దని క్రైస్తవ ప్రతినిధులను హెచ్చరించినట్టు చెప్పారు. కాగా, కోలార్‌లో ఇలాంటి ఘటన జరగడం గత 12 నెలల్లో ఇది 38వ సారి కావడం గమనార్హం. బసవరాజ్ బొమ్మై సారథ్యంలోని బీజేపీ ప్రభుత్వం బలవంతపు మతమార్పిడులపై బిల్లు తీసుకువచ్చేందుకు రెడీ అవుతున్న నేపథ్యంలో ఇటీవల ఇలాంటి ఘటనలు వరుసగా వెలుగుచూస్తున్నాయి.

## వరికి బదులు ఇతర పంటలు పండించాలి : జిల్లా కలెక్టర్ నిఖిల



వికారాబాద్ బ్యూరో 12 డిసెంబర్ ప్రజాపాలన : యాసంగి సీజన్లో రైతులు వరికి బదులు ఆరుతడి పంటలు పండించుకోవాలని జిల్లా కలెక్టర్ నిఖిల రైతులను కోరారు. ఆదివారం పూడూర్ మండలంలోని పిఏసిఎస్ ద్వారా నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. రైతులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు సక్రమంగా నిర్వహించడం జరుగుతుందని, రైతులు సంతోషంగా ఉన్నారని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమంలో పాల్గొని జిల్లా కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ, ఈ యాసంగి సీజన్ లో రైతులు ఉత్పత్తి చేసిన వరి ధాన్యాన్ని భారత ప్రభుత్వం ఎఫ్ .సి .ఐ ద్వారా కొనడం లేదని అన్నారు. అందువల్ల యాసంగి సీజన్లో రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయుటకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఉండవని తెలిపారు. వరి పంటలు వేసి రైతులు నష్టపోవద్దని తెలిపారు. వరికి బదులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకొని లాభం పొందాలన్నారు. ఎక్కువ కాలం వరి పండిస్తే భూమి సారం కోల్పోతుందని, అరుతడి పంటలు పండిస్తే భూసారాన్ని రక్షించుకోవచన్నారు. తక్కువ నీటితో ఎక్కువ పంట సాగు చేసి అధిక లాభాలు పొందవచ్చాన్నారు. ఈ సందర్బంగా వ్యవసాయ శాఖ అధికారులతో రైతులకు ప్రత్యామ్నాయ అరుతడి పంటలపై సూచనలు, సలహాలు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేశ్వర్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ విమల, మండలవ్యవసాయ అధికారి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ల పట్టివేత



కోరుట్ల, డిసెంబర్ 12 (ప్రజాపాలన ప్రతినిధి):జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణ పరిసర ప్రాంతాల్లో అక్రమంగా ఇసుక తరలిస్తున్నారన్న పక్కా సమాచారం తో స్వయంగా రంగంలోకి దిగిన సీఐ రాజశేఖర్ రాజు పైడిమడుగు గ్రామం లో కోరుట్ల సిఐ రాజశేఖర్ రాజు,ఎస్ఐలు సతీష్ ,రాజ్యలక్ష్మి అధ్వర్యంలో తనిఖీ చేయగా కోరుట్ల మండలం లోని పైడి మడుగు గ్రామంలో వాగు నుండి కోరుట్ల పట్టణానికి అక్రమంగా తరలిస్తున్న ( 7 ) ఇసుక ట్రాక్టర్లలు పట్టుకొని కేస్ నమోదు చేసి వాహనాలను సీజ్ చేశారు.పైడి మడుగు గ్రామం లో అక్రమంగా నిల్వవుంచిన 30 ట్రిప్పుల ఇసుకను కోరుట్ల తహశీల్దార్ కు అప్ప చెప్పడం జరిగింది అని పోలీసులు తెలిపారు. ఈ ఆపరేషన్ లో కోరుట్ల సీఐ రాజశేఖర రాజు, ఎస్ఐ సతీష్ కుమార్ ,ఎస్ఐ 2 రాజ్యలక్ష్మి,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జైభారత సైనిక త్రివిధ దళాధిపతి కి ప్రగాఢ శ్రద్ధాంజలి



కొడిమ్యాల, డిసెంబర్ 12 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలకేంద్రంలో వివేకానంద సేవా సమితి అధ్వర్యంలో ఇటీవల విమాన ప్రమాదంలో చనిపోయిన భరతమాత ముద్దబిడ్డ, యుద్ధ వీరుడు,భారత త్రివి ధ దళాధిపతి భిపిన్ రావత్, తన భార్య, 13 మంది సైనికుల అకాల మరణానికి చింతిస్తూ స్థానిక వివేకానంద సేవా సమితి అధ్వర్యంలో ఒక నిమిషం మౌనం పాటించి,ప్రగాఢ సానుభూతి తెలిపి శ్రద్ధాంజలి ఘటిచారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భిపిన్ రావత్ అకాల మరణం దేశానికి తీరనిలోటు అని ఆయన జీవితాంతం సైనిక ఉద్యోగంలో ఉండి దేశ రక్షణలో జీవితాన్ని అంకితం చేసిన గొప్ప త్యాగశీలి అని ఆయన చేసిన సేవలు సదా చిరస్మరణీయం ఆని తెలుపుతూ వారి ఆత్మ శాంతించాలని ఆ భగవంతున్ని కోరుతున్నట్టు తెలిపారు, ఈ కార్యక్రమంలో వివేకానంద సేవాసమితి అధ్యక్షులు కంచర్ల గంగాచారి,సభ్యులు మంచాల శ్రీనివాస్, బూస గంగాధర్,అడ్లగట్ట రమేష్,రామగిరి లక్ష్మన్, గుచెన్న దేవేందర్,కంచర్ల రామస్వామి, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కార్యవర్గ సమావేశానికి హాజరైన కోరుట్ల బీజేపీ నాయకులు



కోరుట్ల, డిసెంబర్ 12(ప్రజాపాలన ప్రతినిధి): భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కార్యవర్గ సమావేశం మేడిపల్లి మండలంలో ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి కోరుట్ల పట్టణం నుండి బీజేపీ నాయకులు మడవేని నరేష్, బీజేపీ నాయకులు హాజరైనారు.

## బహుజన సమాజ్ పార్టీ వైరా నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం...



వైరా, డిసెంబర్ 12ప్రజాపాలన ప్రతినిధి :వైరా నియోజకవర్గంలో బహుజన సమాజ్ పార్టీ బలోపేతంలో భాగంగా వైరా టౌన్ హరిత హల్ లో లిజిల్లా కార్యదర్శి, వైరా అసెంబ్లీ ఇంచార్జి నారపోగు ఉదయ్లి అధ్యర్యంలో నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం జరిగిందిఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు లిబుర్ర ఉపెంద్ర సాహులి పాల్గొని...నియోజకవర్గంలో ఉన్న మండలంలో ,గ్రామాల్లో, బూత్ కమిటీల పుర్తి చేయ్యాలనీ తెలియ చేశారు..ఈ అవినీతి పాలనను, దోపిడి పాలనను అంతం చేసి నీలి జెండా ఎగురవేయ్యాలనీ.. రాబోయేది బహుజన రాజ్యమే అని పిలుపునిచ్చారు..%దీ్రూ% చీఫ్ కోర్డినెటర్ ప్రవీణ్ కుమార్ సార్, రాష్ట అధ్యక్షులు మంది ప్రభాకర్ గారి ఆదేశాలు మేరకులివైరా నియోజకవర్గ పరిధిలో...లి వైరా, కారేపల్లి, ఏన్కూర్,జూలురుపాడు,కోణిజర్ల పార్టీని నాయకత్వాన్ని పటిష్టం చేసి యస్సి, యస్టి, బిసి ,మైనారిటీలు ,అగ్రవర్ణ పేదల సమాజన్నీ బహుజన రాజ్యాధికార ఉద్యమంలో భాగస్వామం చెయ్యాలనీ జిల్లా కార్యదర్శి లినారపోగు ఉదయ్లి తెలియ చేశారు...ఈ సమావేశంలో వైరా అసెంబ్లీ అధ్యక్షుడు లిగుగులోత్ శివ, వైరా అసెంబ్లీ మహిళ కన్వీనర్ రాయపుడి సునీత, ఏన్కూర్ మండల అధ్యక్షుడు యంగల నరేష్,జులురుపాడు మండల అధ్యక్షుడు తంబర్ల నరసింహ రావు,వైరా టౌన్ అధ్యక్షుడు కోమ్ము రాంబాబు, వైరా ఉపాధ్యక్షుడు నల్లగట్ల ప్రవీణ్, మండల కార్యదర్శిలు కోట సాయి కుమార్, వేల్పుల జనార్ధన్ వివిధ మండల ముఖ్య నాయకులులి పాల్గొన్నారు.

## ట్రాఫిక్ ఖాతం కలిగిస్తే చర్యలు: తల్లాడ ఎస్సై ఎం. సురేష్



తల్లాడ, డిసెంబర్ 12 (ప్రజాపాలన న్యూస్):కేసుల పరిష్కారంలో ఎటువంటి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా పరిష్కరిస్తానని తల్లాడ పోలీస్ సబ్ ఇన్స్ పెక్టర్ ఎం. సురేష్ అన్నారు. ఆదివారం తల్లాడలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఏ విషయాన్ని, ఏ సమస్యనైనా ముక్కుసూటిగా మాట్లాడుతానన్నారు. ప్రొఫెషనల్ గా వెళ్లాలనే ఉద్దేశంతో పట్టుదలతో చదివి ఎస్సై ఉద్యోగం సాధించినట్లు వెల్లడించారు. ఏ విషయాన్ని అయినా తనకు తెలియజేయాలని, రాజకీయ ఒత్తిళ్లకు తగ్గకుండా సమస్యను పరిష్కరిస్తానన్నారు. మండలంలో ప్రశాంత వాతావరణం ఉందన్నారు. తల్లాడ పట్టణంలో దుకాణదారులు ప్రధానరహదారి వద్దకు వస్తున్నారని, దుకాణాలను ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా లోపలకు జరపుకోవాలని సూచించారు. వాహనాలను రోడ్లపై నిలుపు వద్దన్నారు. వాహనదారులు తప్పకుండా మాస్కులు, హెల్మెట్లు ధరించాలన్నారు. తల్లాడలోని కొత్తగూడెం రోడ్డులో ట్రాఫిక్ సమస్యకు తలెత్తుతుందని, ఎవరైనా చట్టానికి విరుద్ధంగా వ్యవహరిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మండలంలోని ప్రతి గ్రామాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఇటీవల మిర్చి ధరపై ఫేక్ వార్తలు బయటకు వచ్చాయని, ఇటువంటివారి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. మండల ప్రజలు, రాజకీయ నాయకులు సహకరించాలని కోరారు.

## స్వామి అయ్యప్ప దేవాలయంలో ఇరుముడి కార్యక్రమం





మధిర డిసెంబర్ 12 ప్రజాపాలన ప్రతినిధిమధిర మున్సిపాలిటీ పరిధిలో లడక బజారు లో వెలసి ఉన్న స్వామి అయ్యప్ప దేవాలయంలో మండల పూజ కార్యక్రమం లో భాగంగా 41ఒక రోజుల దీక్షలు ముగించుకొని ఇరుముడులు దాల్చి శబరిమల యాత్ర కు లడక్ బజార్ అయ్యప్ప భక్త బృందం చెరుపల్లి శ్రీధర్ గురుస్వామి ఆధ్వర్యంలో బయలుదేరినారు. శ్రీ స్వామి అయ్యప్ప దేవాలయం లో పండుగ వాతావరణం లో వేడుక గా జరిగిన ఈ ఇరుముడి కార్యక్రమం ప్రజలు భారీగా తరలి వచ్చి స్వామి కృపకు తిలకించి స్వామి స్వామి కృపకు పాత్రులయ్యారు శ్రీధర్ తెలిపారు స్వామి అయ్యప్ప దేవాలయంలో మండల పూజా కార్యక్రమంలో భాగంగా బత్తుల శ్రీనివాసరావు గురుస్వామి, మేకల ఉపెంద్ర గురుస్వామి పాల్గొని కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం మాల దారులకు దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పూజా కార్యక్రమంలో అన్నదానం చేయడం అన్నం పరబ్రహ్మ స్వరూపం అని అన్నదానం చేయడం వల్ల స్వామి కృపకు పాత్రులు కావాలని తెలిపారు ఈ కార్యక్రమంలో చలవాది శ్రీనివాస్ దేవస్థానం సభ్యులు పాల్గొన్నారు

## ఘనంగా కౌశిక్ జన్మదిన వేడుకలు..



వికారాబాద్ బ్యూరో 12 డిసెంబర్ ప్రజాపాలన : కౌశిక్ జన్మదినాన్ని పురస్కరించుకుని పారిశుద్ధ్య కార్మికులకు భోజనం ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పి ఎం.నారాయణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులతో కౌశిక్ జన్మదిన వేడుకలు జరుపుకోవడం నా జీవితంలో మధురానుభూతిని కలిగించిందని కొనియాడారు. పారిశుద్ధ్య కార్మికుల కష్టసుఖాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. కరోనా కష్ట కాలంలో పారిశుద్ధ్య కార్మికులు తమ కుటుంబ సభ్యులను వదిలి ప్రజల క్షేమం కోరి విధులు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. స్వయంగా భోజనం వడ్డించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. పారిశుద్ధ్య సేవకులతో కలిసి తన కుమారుడి జన్మదిన వేడుకలు జరుపుకొని వారిని గౌరవించి నందుకు గాను ఈ సందర్భంగా వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్ల పల్లి మంజుల రమేష్ జిల్లా ఎస్పీ నారాయణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, మున్సిపల్ సిబ్బంది, జవాన్లు, పారిశుద్ధ్య సేవకులు తదితరులు పాల్గొన్నారు

## హలోమాల.. చలో ఢిల్లీ కరపత్రం ఆవిష్కరణ



బెల్లంపల్లి: డిసెంబర్ 12 ప్రజా పాలన ప్రతినిధి: బెల్లంపల్లి పట్టణంలో తెలంగాణ మాలమహానాడు బెల్లంపల్లి నియోజకవర్గ అధ్యక్షులు ఎరుకల శ్రీనివాస్ మరియు నియోజకవర్గ అధ్యక్షురాలు లింగాల అమృత ఆధ్వర్యంలో "హలో మాల చలో ఢిల్లీ" కార్యక్రమ కరపత్రాల ఆవిష్కరణ ఆదివారం నాడు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సబ్బని రాజనర్సు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాదగిరి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ పేరుతో రాజకీయ పార్టీలు అన్నదమ్ముల్లా కలిసి ఉన్న మాల, మాదిగలను విడదీస్తున్నారని అదే కాకుండా అన్నదమ్ములకు లొల్లి పెట్టి రాజ్యాధికారం వారు అనుభవిస్తున్నారని అన్నారు. ఏబిసిడి వర్గీకరణ వద్దు కలిసి ఉండడం ముద్దు రెండు వర్గాలు కలిసి ఉంటేనే రాష్ట్రంలో, దేశంలో అతి పెద్ద దళిత శక్తి అవుతుందని ఈ శక్తి ముందు ఏ శక్తి నిలువదని వారన్నారు. ఎబిసిడి వర్గీకరణ కు వ్యతిరేకంగా ఈ నెల 15న ఛలో ఢిల్లీ కార్యక్రమానికి నాయకులు అందరం కలిసి చలో ఢిల్లీ జంతర్ మంతర్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కరపత్రాల ఆవిష్కరణ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాలమహానాడు ఉద్యోగ సంఘాల జిల్లా అధ్యక్షుడు గుర్రం ప్రదీప్, లింగాల కిరణ్, ముల్కల చిన్నులు, కంది రాజేశ్వరరావు, లింగాల పోష%శీ%, గుండా తిరుపతి, భోగ సాగర్, గుండా రాధా, పులి ప్రసాద్, లింగాల కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

## కొండముచ్చులు బాబోయ్ కొండముచ్చులు

### మధిరలో కొండముచ్చులు ఉన్నాయి జాగ్రత్త



మధిర డిసెంబర్ 12ప్రజాపాలన ప్రతినిధిమధిర మున్సిపాలిటీ పరిధిలోరైల్వే స్టేషన్ మాత్రవే కాదు ప్రభుత్వ ఆసుపత్రిలో కూడా ఉన్నాయి ఆసుపత్రికి వచ్చే వారు తమతో పాటు రక్షణగా ఒక కర్రను తీసుకొని రండి. మదిరలో కొండముచ్చుల దాడులతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికే రైల్వేటేషన్ లో అనేక మంది కొండముచ్చు దాడితో గాయాలపాలయ్యారు. ఈ కొండముచ్చులు మధిర జనావాస ప్రాంతాల్లో సంచరించి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ఇంత జరుగుతున్నా కూడా కొండముచ్చుల పై అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు, ఫారెస్ట్ ,సంబంధిత అధికారులు కొండముచ్చుల దాడుల నుండి ప్రజలను రక్షించాలని వాటిని నియంత్రించడానికి తక్షణ చర్యలు చేపట్టాలని మున్సిపాలిటీ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## క్రీస్తు జీవితం ఆదర్శనీయం అంతర్జాతీయ సువార్తికులు బ్రదర్ పి.సునీల్ కుమార్



మధిర డిసెంబర్ 12 ప్రజా పాలన ప్రతినిధి మధిర మున్సిపాలిటీ పరిధిలో 9వ వాహనుమాన్ కాలనీ నందు శనివారం రాత్రి కాళీ మైదానంలో స్థానిక క్రీస్తు సంఘం చర్చ్ పాస్టర్ బ్రదర్ పి శాస్త్రి మరియు సంఘ పెద్దలు ద్వారా ఏర్పాటు చేసిన క్రీస్తు అధ్యత్మిక సువార్త సభ నందు వరంగల్ కు చెందిన అంతర్జాతీయ సువార్తికుడు బ్రదర్ పి సునీల్ కుమార్ మాట్లాడుతూ యేసు ప్రభువు జీవితం మానవాళికి ఆదర్శనీయం అని, ప్రతి మనిషి పాపాలకు దూరంగా ఉండాలని ఓర్పు, సహనం, నిగ్రహశక్తి కల్గి శాంతి ప్రేమ కరుణ దయ కల్గి ఉండాలని ఎదుట వ్యక్తిని ప్రేమించే గుణం కల్గి ఉండాలని సూచించారు. అనంతరం వివిధ ప్రాంతాల నుండి వచ్చిన యేసు క్రీస్తు భక్తులకు ఆత్మీయ విందు భోజనం ఏర్పాటు చేసి కరోనా రూల్స్ పాటిస్తూ దేశ క్షేమం కోసం ప్రత్యేక ప్రార్ధనలు చేసారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ భద్రాద్రి కొత్తగూడెం వరంగల్ సేవకులు బ్రదర్ ఇస్రాయేల్ బ్రదర్ నాగరాజు స్థానిక చర్చ్ పాస్టర్ లు పాల్గొన్నారు.

## సేవా సదనము లో గౌతమ్ 10వ పుట్టినరోజు వేడుకలు





మధిర డిసెంబ12 ప్రజా పాలన ప్రతినిధి మధిర పట్టణం చెందిన విశ్రాంత ఉపాధ్యాయులైన శ్రీ తాళ్లూరి వెంకటేశ్వరరావు రమాదేవిలి మనుమడు చి" లిగౌతమ్లి 10వ పుట్టినరోజు సందర్భంగా డాక్టర్ వసంతమ్మ సేవా సదనములో కోవిడ్ నిబంధనలను అనుసరించి మానసిక దివ్యాంగుల ప్రత్యేక పాఠశాలలో విద్యార్థులకు ఈరోజు అన్న వితరణ చేసినారు ఈ సందర్భంగా సేవా సదనం లోని విద్యార్థులు పర్యవేక్షకుడు నారి కుమార్ మాట్లాడుతూ పుట్టినరోజు నాడు ఆర్భాటాలకు ఆడంబరాలకు పోకుండా మానసిక దివ్యాంగుల మధ్య మనవడు పుట్టినరోజు జరుపుకోవడం వారికి వారి కుటుంబ సభ్యులకు దేవుని ఆశీర్వాదాలు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నాంఈ సందర్భంగా సేవా సదనము డైరెక్టర్ డాక్టర్ కె షీలా రాము గారు మాట్లాడుతూ మానసిక దివ్యాంగులకు అన్న వితరణ చేసిన దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

## డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

### వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



వికారాబాద్ బ్యూరో 12 డిసెంబర్ ప్రజాపాలన : డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ సంబంధిత కాంట్రాక్టర్ కు సూచించారు. ఆదివారం వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మోమిన్ పేట్ మండల కేంద్రంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలను టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దబ్బని వెంకట్ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలన్నారు. నిర్మాణంలో ఎక్కడ కూడా నాణ్యత ప్రమాణాలు లోపించకుండా కాంట్రాక్టర్లు జాగ్రత్త వహించాలన్నారు. నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించే విధంగా అధికారులు తనిఖీ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మోమిన్పేట్ పిఏసిఎస్ చైర్మన్ బండ విష్ణువర్ధన్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## విజయ్ 'బీస్ట్' సినిమాకు గుమ్మడికాయ



కోలీవుడ్ స్టార్ హీరోల్లో ఇళయ దళపతి విజయ్ కు తన కంటూ ప్రత్యేకమైన స్థానం ఉంది. ఈయన ప్రెసెంట్ చేస్తున్న సినిమాల్లో బీస్ట్ సినిమా ఒకటి. తాజాగా బీస్ట్ సినిమా షూటింగ్ పూర్తి చేసుకున్నట్టు సోషల్ మీడియా ద్వారా తెలిపారు. విజయ్ తన సినిమాలతో కోలీవుడ్ లో ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్నాడు. ఈయన చేస్తున్న ప్రతి సినిమా వస్తావా సంఘటనలకు దగ్గరగా ఉంటుంది.అందుకే విజయ్ సినిమాలు ప్రజలకు బాగా చేరువ అవుతాయి. విజయ్ గత చిత్రం మాస్టర్ ఎంత సక్సెస్ సాధించిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ సినిమా దాదాపు 200 కోట్లు వసూలు చేసి రికార్డ్స్ ను తిరగరాసింది. ఈ సినిమా ఇచ్చిన సక్సెస్ తో అంతే హుషారుగా విజయ్ తన తర్వాత సినిమాను స్టార్ట్ చేసి షూటింగ్ కూడా పూర్తి చేసాడు.కోలీవుడ్ డైరెక్టర్ నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వంలో ప్రస్తుతం విజయ్ బీస్ట్ సినిమా చేస్తున్నాడు. సన్ పిక్చర్స్ సంస్థ నిర్మిస్తున్న ఈ సినిమా షూటింగ్ తాజాగా పూర్తి చేసుకున్నట్టు బీస్ట్ టీమ్ సోషల్ మీడియా ద్వారా తెలిపారు. ఈ సినిమాలో బుట్టబొమ్మ పూజా హెగ్డే హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. శుక్రవారం రోజు పూజా తన పార్ట్ షూటింగ్ ను ముగించుకుని బీస్ట్ షూటింగ్ కు గుడ్ బై చెప్పింది.పూజా బీస్ట్ సినిమాపై తన ఫీలింగ్స్ ను ఒక వీడియో ద్వారా చెబుతూ సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఈ సినిమా షూటింగ్ ఒక వెకేషన్ లాగా ఉంది.. అందరు ఎంతో ఎంజాయ్ చేసాం..అసలు షూటింగ్ చేసినట్టే లేదు.. అని తన ఫీలింగ్స్ ను తెలిపింది. ఇక తాజాగా విజయ్ కూడా బీస్ట్ సినిమా షూటింగ్ గు గుడ్ బై చెప్పాడు. విజయ్ షూటింగ్ పూర్తి చేసుకున్న తర్వాత దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్ కు ఒక హగ్ ఇచ్చి తన హర్షాన్ని వ్యక్తం చేసాడు. అనిరుద్ రవిచంద్రన్ స్వరపరిచిన పాటతో ఈ సినిమా షూటింగ్ కు గుమ్మడికాయ కొట్టినట్టు తెలుస్తుంది. ఈ సినిమా చివరి షెడ్యూల్ చెన్నై లోని గోకులమ్ స్టూడియోస్ లో జరిగింది. నిన్న శనివారం తో ఈ సినిమా షూటింగ్ పూర్తి అయినట్టు నిర్మాణ సంస్థ కూడా అధికారికంగా ప్రకటించారు. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా వచ్చే ఏడాది సమ్మర్ లో రిలీజ్ అవ్వడానికి రెడీ అవుతుంది. త్వరలోనే రిలీజ్ డేట్ ప్రకటిస్తామని చిత్ర యూనిట్ తెలిపింది.

## పుష్ప ఫోకస్ హిందీ తమిళంపైనే?

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన పాన్ ఇండియా చిత్రం -పుష్ప దక్షిణాదితో పాటు ఉత్తరాదినా అత్యంత భారీగా విడుదల కానున్న సంగతి తెలిసిందే. హిందీ చిత్రసీమలో బన్నీకి ఇది స్ట్రెయిట్ సినిమా తరహా అనే చెప్పాలి. మరోవైపు తమిళంలోనూ బన్ని తన మార్కెట్ రేంజును పెంచుకోవాలన్న కసితో ఈ సినిమా చేశాడు. అతడికి మలయాళ మార్కెట్ పెద్ద ప్లస్ అన్న సంగతి తెలిసిందే.ఇప్పటికే పుష్ప టీజర్ ట్రైలర్ సహా ప్రతిదీ సంచలనంగా మారాయి. పోస్టర్లు వైరల్ గా దూసుకెళ్లాయి. రిలీజ్ కి ఇంకో వారం సమయమే మిగిలి ఉండగా రిగరస్ గా ప్రమోషన్స్ చేసేందుకు పుష్ప టీమ్ ప్రణాళికల్ని సిద్ధం చేసి దూసుకెళుతోంది. టీమ్ అందరికీ తొలి పాన్ ఇండియా చిత్రం కావడంతో కేర్ మరీ ఎక్కువగానే ఉందని చెప్పాలి. డిసెంబర్ 17న వరల్డ్ వైడ్ రిలీజ్ కాబట్టి.. ఈవారం అంతా ఫుల్ బిజీగా ఉంటుంది టీమ్. ఇప్పటికే అల్లు అర్జున్ - రష్మిక ప్రమోషన్స్ ప్రారంభించారు. తెలుగును మించి తమిళం లో ప్రచారం చేయనున్నారు. ఆ మేరకు సామాజిక మాధ్యమాల్లో పుష్ప టీమ్ ప్రమోషన్ గురించి ప్రస్తావించింది. ఈ ప్రమోషన్స్ కి సంబంధించిన వీడియోలు కూడా విడుదల కానున్నాయట. పుష్పరాజ్ గా బన్ని- శ్రీవల్లిగా రష్మిక నటిస్తుండగా.. సమంత స్పెషల్ సాంగ్ తో ఊపు తెస్తున్న సంగతి తెలిసిందే. రాక్ స్టార్ దేవీశ్రీప్రసాద్ సంగీతం అందించారు. సునీల్ - అనసూయ- ఫహాద్ ఫాజిల్ కీలక పాత్రల్లో కనిపించబోతున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ - ముత్తంశెట్టి మీడియా సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. ఆర్.ఆర్.ఆర్ ప్రమోషన్స్ ఓవైపు.. పుష్ప ప్రమోషన్స్ మరోవైపు పాన్ ఇండియా లెవల్లో హీట్ పెంచుతున్న సంగతి తెలిసిందే.

ఈ రోజు కోసం నా జీవితంలో..

## ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపా..



ఇండియన్ అగ్ర దర్శకుల్లో తప్పకుండ ఉండే డైరెక్టర్ శంకర్. ఈయన తన సినిమాలతో ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నాడు. ఎన్నో అద్భుతమైన సినిమాలను తెరకెక్కించిన శంకర్ ఇప్పటికి టాప్ దర్శకుడిగా తన హవా కొనసాగిస్తున్నాడు. గత రెండు సినిమాలు ఫ్లాప్ అయినప్పటికీ శంకర్ ఫేమ్ ఏమాత్రం పడిపోలేదు. ఇండియన్ 2 సినిమా స్టార్ట్ చేసినప్పటి నుండి ఏదొక వివాదంతో శంకర్ వార్తల్లో నిలుస్తానే ఉన్నాడు. అయినా కూడా ఏమాత్రం వెనకడుగు వేయలేదు. ఈ సినిమా అలా ఉ ఒడగానే ఇప్పుడు టాలీవుడ్ స్టార్ హీరో అయినా మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తో పాన్ ఇండియా సినిమా స్టార్ట్ చేసి మరొకసారి టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీ అయ్యాడు. ఇది ఇలా ఉండగా తాజాగా శంకర్ పర్సనల్ లైఫ్ కు సంబంధించిన టాపిక్ సోషల్ మీడియాలో వైరల్ గా నిలిచింది. ఇంతకీ ఆయన పర్సనల్ లైఫ్ కు సంబందించిన ఏ విషయం వాళ్ళ మరొకసారి వార్తల్లో నిలిచాడు అని అంటారా..?శంకర్ కు ఇద్దరు కూతుర్లు ఉన్నారు. మొదటి కూతురు ఐశ్వర్య.. రెండవ కూతురు అదితి శంకర్. మొదటి కూతురు ఇటీవలే ఒక క్రికెటర్ ను పెళ్లాడింది. ఇక రెండవ కూతురు అదితి శంకర్ ఈ మదన్ సినిమాల్లోకి అడుగు పెట్టింది. అదితి శంకర్ సినిమాలు చేస్తూనే తన చదువుకు ఎలాంటి అడ్డంకి రాకుండా తన చదువు కొనసాగిస్తుంది. తాజాగా ఈమె శ్రీ రామచంద్ర ఇన్స్టిట్యూట్ లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకుంది.గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న సందర్భంగా ఆమె డాక్టర్ డిగ్రీ ని పొందింది. ఈ సమయంలో అదితి శంకర్ భావోద్వేగానికి లోను అయ్యింది. డాక్టర్ డిగ్రీ అందుకున్న ఈమె ఈ సందర్భంగా కొన్ని విషయాలను పంచుకున్నారు. ఆమె డిగ్రీ పొందిన ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ.. ఈ రోజు కోసం నా జీవితంలో ఎన్నో కాఫీ కప్పులు నిద్రలేని రాత్రులు గడిపానంటూ ఆమె సోషల్ మీడియా ద్వారా ఎమోషనల్ ట్వీట్ చేసింది. ఈ పోస్ట్ చుసిన ఆమె ఫాలోవర్స్ ఒకవైపు సినిమాలు చేస్తూనే మరొక వైపు చదువు కొనసాగించడంతో మల్టీ టాలెంటెడ్ అని నెటిజెన్స్ ఆమెను అభినందిస్తున్నారు. ఇక ఆమె సినిమాల విషయానికి వస్తే త్వరలోనే హీరోయిన్ గా వెండితెరపై పరిచయం కానుంది. ముత్తయ్య దర్శకత్వంలో 'వీరుమన్' అనే సినిమా ద్వారా కోలీవుడ్ ప్రేక్షకులకు పరిచయం కాబోతుంది. ఈ సినిమాలో కార్తీ కి జోడీగా ఈమె నటిస్తుంది.

## సూపర్ స్టార్ రజనీకాంత్ ఆస్తుల విలువ?



సూపర్ స్టార్ రజనీకాంత్ స్టైల్ క్రేజ్ ప్రపంచవ్యాప్త ఫాలోయింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పేదేముంది. పాన్ ఇండియాని దాటి పాన్ వరల్డ్ స్టార్ గా ఆయన ఎప్పుడో శిఖారాగ్రాన్ని చేరుకున్నారు. వయసు మీద పడినా రజనీ ఇమేజ్ ఇసుమెత్తు కూడా కరిగిపోలేదు అనడానికి ఆయన అందుకుంటున్న వరుస సక్సెస్ లే సంకేతాలు. ఇటీవలే అన్నాథే చిత్రంతో మరోసారి బాక్సాపీస్ ని షేక్ చేసారు. రొటీన్ సినిమాతోనూ ప్రేక్షకుల్ని థియేటర్ కి రప్పించి మెప్పించారు. రజనీ బ్రాండ్ ఇమేజ్ చెక్కు చెదరలేదని ఈ సినిమాతో మరోసారి తేటతెల్లమైంది. కొన్ని దశాబ్ధాల క్రితమే రజనీ ముఖానికి మేకప్ వేసుకున్నారు. ఆర్ధికంగా ఎంతో ఎదిగారు. ఆయన ఆస్తుల గురించి అభిమానులకు తెలిసింది తక్కువే. ఓ మారు నికర ఆస్తి విలువపై ఓ లుక్ వేస్తే... ఓ సర్వే ప్రకారం రజనీకాంత్ నికర ఆస్తుల విలువ 365 కోట్లు. అతని కున్న సోషల్ అవేర్ నెస్ గురించి అయితే ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. కోట్లాది రూపాయలు ప్రతీ ఏడాది చారిటీలకు దానమిస్తుంటారు. ఇంకా సొంతగా ఆయన ఎన్నో సమాజ సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. వాటి కోసం కోట్లాది రూపాయల్ని ఖర్చు చేస్తారు. ఒక్కో సినిమాకు ఆయన 50 కోట్లు పారితోషికం తీసుకుంటారు. సినిమా ఫ్లాప్ అయి నష్టాలొస్తే తీసుకున్న పారితోషికం కూడా నిర్మాతకు తిరిగి ఇచ్చేసే అంత గొప్ప హృదయం ఆయన సొంతం. ఇక విలాసవతంమైన జీవితానికి సూపర్ స్టార్ ఎప్పుడూ దూరమే. చాలా సాధారణమైన జీవితాన్ని గడుపుతారు. అయితే రజనీ ఇల్లు మాత్రం చాలా లగ్జరీయస్ గా ఉంటుంది. ఇల్లు బాగుంటే మనసు ప్రశాంతంగా ఉంటుందని నమ్మే వ్యక్తి. ఇక వాహనాలు కేవలం 3 మాత్రమే ఉన్నాయి. టయోటా ఇన్నోవా..రేంజ్ రోవర్..బెంట్లీ కార్లు ఉన్నాయి. 100-120 కోట్ల పెట్టుబడులను పెట్టారు. వివిధ వ్యాపారాల్లో ఈ పెట్టుబడులు పెట్టినట్లు సమాచారం. రజనీకి వ్యాపారాలపై కూడా పెద్దగా ఆసక్తి ఉ ఒడదు. ఆధ్యాత్మిక సేవ అంటే ఎంతో ఇష్టం. ఏడాదికి ఒకసారైనా హిమాలయాలకి వెళ్లి వస్తారు. హిమాలయాలకు వెళ్లే ఒకే ఒక్క ఇండియన్ స్టార్ కూడా రజనీ ఒక్కరే.

## అతి ఆలోచనల నుంచి అలా బయటపడిందట!




సైఫ్ అలీఖాన్ వారసురాలిగా బాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన సారా అలీఖాన్ కెరీర్ వండర్ ఫుల్ గా సాగిపోతున్న సంగతి తెలిసిందే. ఇక సారా ఎంతో బ్యాలెన్స్ డ్ గా ఒదిగి మాట్లాడుతోంది. అందరికి ఆమెలో ఎక్కువగా నచ్చేది డౌన్ టు ఎర్త్ క్వాలిటీ. ఇటీవలే మరోసారి ఆ లక్షణాన్ని బయటపెట్టింది. ఓ ఈవెంట్ కి హాజరై తిరిగి తన కార్ ఎక్కుతోన్న సమయంలో ఓ ఫోటో గ్రాఫర్ కి చేదు అనుభవం ఎదురైంది. సారా సెక్యూరిటీ సిబ్బంది ఆ ఫోటోగ్రాపర్ ని పక్కకి నెట్టేసారు. ఈ క్రమంలో అతను కింద పడిపోయాడు.ఈ సన్నివేశాన్ని సారా ఓవైపు గమనిస్తూనే ఉంది. సరిగ్గా కారు ఎక్కుతోన్న సమయంలో ఫోటో గ్రాపర్ ని ఎందుకు నెట్టారని సెక్యూరిటీని నిలదీసింది. అలాంటిదేమి జరగలేదని సెక్యూరిటీ చెబుతున్నా..వాళ్లతో వాగ్వివాదానికి దిగింది. తప్పంతా సెక్యూరిటీదేనని.. అందుకు అందరి తరుపు తానే స్వయంగా క్షమాపణలు కోరింది. ఈ వార్త బాలీవుడ్ లో హాట్ టాపిక్ గా మారింది. సారా మంచి మనసు ఎంత గొప్పదో మరోసారి బయట పడింది. అలాగే సారాకి ఓవర్ థింకింగ్ కూడా ఉండేదిట. ఆ కారణంగా చాలా ఇబ్బందులకు గురైందని తెలిపింది. సినిమాల్లోకి రాకముందు ఏ విషయంపైనైనా అతిగా ఆలోచించేదట.ఆ కారణంగా డిప్రెషన్ కి గురయ్యేదట. కానీ ఇప్పుడు ఆ పరిస్థితిని అధిగమించినట్లు తెలిపింది. అదుకు మెడిటేషన్ ఎంతో ఉపయోగపడిందని తెలిపింది. ఇక సారా అలీఖాన్ సినిమాల విషయానికి వస్తే అట్రాంగిరే లో నటిస్తోంది. ఇందులో అక్షయ్ కుమార్.. ధనుష్ హీరోలగా నటిస్తున్నారు. ఈ చిత్రానికి ఆనంద్ ఎల్. రాయ్ దర్శకత్వం వహిస్తున్నారు. డిసెంబర్ 24న చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది. సారా అలీఖన్ డ్రగ్ అడిక్షన్ గురించి ఇంతకుముందు ఎన్.సి.బి విచారించిన సంగతి తెలిసిందే. అన్నిటి నుంచి బయటపడేందుకు మెడిటేషన్.. యోగా లాంటి పురాతన విద్యలు ఎంతగానో సహకరిస్తున్నాయి.

## మెగా డాటర్ సేనాపతి కథేంటి?

అల్లు అరవింద్ స్థాపించిన ఆహా ఓటీటీ వ్యవస్థ సక్సెస్ ఫుల్ గా సాగిపోతున్న సంగతి తెలిసిందే. ఇటీవలే ఆహా 2.0 ని కూడా లాంచ్ చేసి నటసింహ బాలకృష్ణతో ప్రత్యేక ప్రోగ్రామ్ లు సైతం చేపడుతున్నారు. భవిష్యత్ సినిమా అంతే ఓటీటీదే కావడంతో అల్లు అరవింద్ పక్కా ప్రణాళికతో ఓటీటీని బిల్డ్ చేస్తున్నారు. సినిమాలు..వెబ్ సిరీస్ లు... సెలబ్రిటీ స్పెషల్ ఇంటర్వ్యూలతో ఆహా విజయవంతంగా ముందుకు సాగిపోతుంది. ఇతర భాషల్లోనూ ఆహాని లాంచ్ చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇక మెగా కాపౌండ్ సొంత కంటెంట్ కి ఆహా బ్యాక్ బోన్ లా నిలుస్తుంది.




తాజాగా సేనాపతి అనే వెబ్ సిరీస్ ని ఆహాలో రిలీజ్ చేయడానికి రెడీ అవుతున్నారు. సేనాపతిలో నటకిరిటీ రాజేంద్ర ప్రసాద్ ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. నరేష్..అగస్త్య..జ్ఞానేశ్వర్.. హర్షవర్ధన్..రాకేంద్ మౌళ ఇతర పాత్రలు పోషిస్తున్నారు. ప్రేమ్ ఇష్క్ కాదల్ ఫేం పవన్ సాధినేని ఈ సిరీస్ కి దర్శకత్వం వహిస్తున్నాడు. గోల్డ్ బాక్స్ ఎంటర్ టైన్ మెంట్స్ పై మెగాస్టార్ చిరంజీవి కుమార్తె సుస్మిత నిర్మిస్తున్నారు. సేనాపతి ప్రమోషన్ లో భాగంగా మోషన్ పోస్టర్ ని సాయిధరమ్ తేజ్ చేతుల మీదుగా రిలీజ్ చేసారు. తాతయ్య- మనవడి సంభాషణ మధ్య పోస్టర్ లాంచ్ అవుతుంది. ఇందులో ఏడుగురు కొడుకులు..చేపల కథని ఓ రైతు చెప్పడం.. రాజేంద్ర ప్రసాద్ చెప్పే కథనం ఓ ఇంటెన్స్ ని తీసుకొస్తుంది.పోస్టర్ లో రాజేంద్ర ప్రసాద్ ముఖానికి తుపాకీ గురి పెట్టి ఉంటుంది. మరి ఆ సంగతులు ఏంటో తెలియాలంటే సిరీస్ రిలీజ్ వరకూ వెయిట్ చేయాల్సిందే. రాజేంద్ర ప్రసాద్ వెండి తెర నటుడిగానే బిజీగానే ఉ న్నారు. అగ్ర హీరోల చిత్రాల్లో కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అయినా వచ్చిన వెబ్ సిరీస్ అవకాశాన్ని వదిలిపెట్టకుండా ఓటీటీ వేదికగా ఇక్కడా ఎంట్రీ ఇస్తున్నారు. నటుడిగా నటకిరిటీ సక్సెస్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఎలాంటి పాత్రలోనైనా పరకాయ ప్రవేశం చేయగల నటుడు.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at : Unyted Publications, From H.no: #5+-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com